

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

మంగళవారం 5 ఆగస్టు 2025

పేజీలు 12


4 లో







## సీటు ఓకే.. వసతి మాటేంటి స్వామీ..!

- టిటిడి అధికారుల నిర్లక్ష్యంతో వసతికి నోచుకోని విద్యార్థులు
- వసతి లేక రోడ్లపై అవస్థలు పడుతున్న విద్యార్థులు
- దయతో మా బిడ్డలకు వసతి కల్పించండి..
- టీటీడీ ఉన్నతాధికారులకు తల్లిదండ్రుల విజ్ఞప్తి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సనాతన ధర్మాన్ని నిరంతరం ప్రచారం చేసే ఆధ్యాత్మిక సంస్థ అయిన టిటిడి ధర్మనిరతికి నోచుకోక ఎందరో కళాశాల విద్యార్థులు రోడ్లపై అవస్థలు పడుతున్నారు. టిటిడి అను సంధానంగా నడిచే కళాశాలలో చేరి శ్రీవారి దయతో విద్యను అభ్యసించి లక్ష్యాలను సాధించాలని ఎందరో సుదూర ప్రాంత పేద మధ్య తరగతి విద్యార్థులు టీటీడీ నిర్వహించే శ్రీపద్మావతి, శ్రీవెంకటేశ్వర జూనియర్ కళాశాలలలో ఎంతో ఆశతో ప్రవేశాలకు పొందారు. కళాశాలలో సీట్లు సాధించిన హాస్టల్ (వసతి) కల్పించడం కాలయాపనతో విద్యార్థులు రోడ్డుపై నిలిచి తీవ్ర అవస్థలు పడుతున్న పరిస్థితి నెలకొంది. ఇబ్బందులకు గురవుతున్న విద్యార్థులు కళాశాల ప్రిన్సిపల్ లకు మొరపెట్టుకున్నా వసతి కల్పించే హోదా లేని ప్రిన్సిపాల్ చేతులు ఎత్తేశారు. తమ అవస్థలను గుర్తించి తమకు వసతి కల్పించాలని బాధిత విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధికారులను శ్రీవారిని వేడుకుంటున్నారు.











## తిరుపతి ఐఐటీని సందర్శించిన ఒడిశా గవర్నర్

వివరాలు 4లో..






8లో..



శ్రీవారి పవిత్రోత్సవాలకు శాస్త్రోక్తంగా

## అంకురార్పణ







# మహా కుంభాభిషేకంలో పాల్గొన్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, ప్రభుత్వ విప్

**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటి నగరం మండలం కేశవకుప్పం పంచాయతీ పసలవాని మిట్ట నూతనంగా నిర్మించిన ఆరిమను గంగమ్మ ఆలయంలో మహా కుంభాభిషేకంలో వారికి పూర్ణకుంభాలతో స్వాగతం పలికారు. అనంతరం



ఆలయంలో అమ్మవారిని దర్శించుకు న్నారు. గ్రామస్తులు అన్ని ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సత్యప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఆరి మేను గంగమ్మ తల్లిని నమ్ముకున్న వారు ప్రతి ఒక్కరు మేలు జరుగుతుందన్నారు. సిద్దిరాజు బాబు రాజు గోపాల్ రాజు రవి రాజు వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధి కారి సుధారాణి, ఆర్డీవో అనుపమ, ఎంపీడీవో చంద్రమౌళి, తాసిల్దార్ నాగరాజు, బిజెపి నాయకులు చిట్టిబాబు నడింపల్లి యువరాజు రాజేంద్ర కుమార్ రాజు రాజశేఖర్,



తెలుగుదేశం నాయకులు రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ డైరెక్టర్ నాగేశ్వరరాజు చంగల్ యాదవ్ జనార్దన్ రాజు రాజేందర్ రెడ్డి వాసుదేవ రెడ్డి తిరుమల నాథ్ దాసరి గణేష్ ప్రసాద్ గణేష్ రాజు నేత ఈశ్వర్ శ్రీనివాసులు చంద్రయ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన

# నగరి వెల్ఫేర్ అసోసియేషన్

**నగరి, మేజర్ న్యూస్:** నగరి రంగు నీటి సమస్య గురించి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ని కలిసిన నగరి వెల్ఫేర్ అసోసియేషన్ చిత్తూరు జిల్లా నగరికి చెందిన వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



కార్వేటి నగరం యువరాజు ఇంటి వద్ద నగరిలో ఉన్న రంగు నీటి సమస్య గురించి చిలకం ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి సమక్షంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది మంత్రి మాట్లాడుతూ దీనిపై చర్చించి న్యాయం చేస్తానని మాకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగరి వెల్ఫేర్ కమిటీ సభ్యులు వీటి భాస్కర్, వెంకటేశ్వర్లు, బాబు, కమిటీ అధ్యక్షులు రమేష్ నాయుడు పాల్గొన్నారు.

## మండల సమస్యలపై వెంటనే స్పందించాలి

### గువ్వల రమేష్ రెడ్డి

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** మండల సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి కోరారు. సోమవారం స్థానిక మండల పరిపాలన భవనంలోని ఎంపీడీవో తహసిల్దార్ ,ఈజీఎస్ కార్యాలయాలను ఆయన సందర్శించి అధికారులతో మండల సమస్యలపై సమీక్షించారు. ప్రజలు సమస్యలతో కార్యాలయాలకు వస్తే వారి సమస్యల పరిష్కారం వైపు మొగ్గుచూపాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీధర్ రాజు, బోయకొండ సుబ్బు, సోము ,పవన్, కుమార్, అర్జున్ రాయల్ ,తదితరులు పాల్గొన్నారు.

# రమణీయంగా దత్రిపథి మాత కల్యాణం

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామచంద్రాపురం మండలంలోని యన్ ఆర్ కమ్మపల్లిలో నిర్వహిస్తరివున్న 59 వ మహాభారత ఉత్సవాలలో సోమవారం రాత్రి దత్రిపథి మాత కళ్యాణంను కడు రమణీయంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు హరి ఆచారులు, అర్చకులు రామ్మూర్తి ఆచారి, అరవింద ఆచారి బృందం, పురోహితులు మాడభూషిత రాజగోపాల్ అయ్యంగార్, ప్రదీప్ అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రత్యేక పూజలు చేశారు. కర్నాల బావి నుంచి అంబల మేళాలతో పోతురాజుల సాక్షిగా పవిత్ర జలాన్ని సేకరించి అభిషేకం నిర్వహించారు. మధ్యహ్నం కళ్యాణంకు ఉభయదారులైన యన్ ఆర్ కమ్మపల్లి వాసులైన ఒట్టికుండ శ్యమల చంద్రశేఖర్ నాయుడు కుమారులు సోమశేఖర్ ,వెంకటేష్ కుటుంబ సభ్యులు ద్రౌపతి మాత శ్రీకృష్ణ భగవానుడుతో పాటుగా పంచ పాండవుల ఉత్సవ మూర్తులను



మంగళవాయిద్యాలతో దప్పుల మోతలతో వారి గృహానికి తీసుకుని వెళ్లారు. ఆలయ ధర్మకర్త రమేష్, గ్రామ పెద్దలు, కార్యనిర్వహక గ్రామాల పెద్దలు భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. రాత్రి శ్రీ వెంకటేశ్వర కళా నాట్యమండలి వారు దత్రిపథి స్వయంవరం పౌరాణిక నాటకంను రాగాలాపనగా పద్రర్శించారు. కళ్యాణానికు ఉభయదారులైన ఒట్టికుండ శ్యమలా చంద్రశేఖర్ నాయుడు కుటుంబం సభ్యులు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

## పీజీఆర్ఎస్‌కు ఎనిమిది ఫిర్యాదులు

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** చిత్తూరు నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ఎనిమిది సమస్యలు వచ్చి నట్లు సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్ తెలిపారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. అర్జీలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈ వెంకటరామి రెడ్డి, ఎంహెచ్వో డా. లోకేష్, ఎసీపీ నాగేంద్ర ఇతర అధికారులు పాల్గొన్నారు.



## రక్తహీనత నివారణకు పౌష్టికాహారం తీసుకోవాలి

**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చంద్రమా కులపల్లి విలేజ్ హెల్త్ క్లినిక్ లో సోమవారం జరిగిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం లో డాక్టర్ పవన్ కుమార్ పాల్గొని గర్భవతులను



బాలింతలను పరీక్షించి సూచనలు చేశారు. వారు మాట్లాడుతూ రక్తహీనత నివారణకు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. 5 సంవత్స రాల లోపు పిల్లలకు టీకాలు సరైన సమయంలో వేసుకోవాలని బి పి చక్కెర వ్యాధి గ్రస్తులను పరీక్షించి మందులు పంపిణీ చేసారు. ఈ కార్య క్రమంలో సచి వాలయ సెక్రటరీ రత్నమ్మ ఎంపీహెచ్ ఇ ఓ మురళీ బాబు మహిళా పోలీస్ సీమ అంగన్వాడీ కార్యకర్త భారతి, ఏఎన్ఎం శోభ ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలకు మరమ్మతులు చేయండి - గాలి మురళి నాయుడు

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** అంగన్వాడి సెంటర్లను పరిశీలించి మరమ్మత్తులు చేపట్టండి అని టిడిపి సీనియర్ నాయకులు మాజీ మండలాధ్యక్షులు గాలి మురళి నాయుడు సిడిపిఓకి తెలియజేశారు. అంగన్వాడి కేంద్రాల పరిసర ప్రాంతాలను శుభ్రం చేసుకోమన్నారు. పెచ్చులు ఊడి పడుతున్న కేంద్రాలను పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలన్నారు. చిన్నారులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. మురళి నాయుడు తో పాటు రామచంద్రపురం గ్రామానికి టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని సన్మానించిన జనసేన నాయకులు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగర మండలం ఆలత్తూరు పంచాయతీ పరిధిలో ఉన్న ఈడిగపల్లి గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభించిన



నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మాదాని వెంకటేష్, ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు ఎస్ఆర్ పురం మార్కెట్ కమిటీ

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం. థామస్, డాక్టర్ యుగంధర్ డైరెక్టర్, ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఈ సందర్భంగా మంత్రికి, ఎమ్మెల్యేకి, స్టేట్ డైరెక్టర్‌కి మరియు అతిరథ మహా రథులకు, దుశ్శాలువతో సన్మానించి, ఘన స్వాగతం పలికిన జన సేన డైరెక్టర్ శోభన్ బాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ , నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి అన్నామలై నియోజకవర్గ యువజన కార్యదర్శి వెంకటేష్, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు భానుచందర్ రెడ్డి, జనసేన పార్టీ నాయకులు గణేష్, విజయ్, అజిత్, చిరంజీవి, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### రెవిన్యూ సమస్యలు

# పరిష్కరించండి

### - గాలి మురళి నాయుడు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్ :** తొట్టంబేడు మండలం రైతులు సమస్యలను పరిష్కరించాలని తాహసిల్దార్ భారతి, డిప్యూటీ తాహసిల్దార్ జీవన్ కుమార్ లను టిడిపి సీనియర్ నాయకులు మా జీ మండల అధ్యక్షుడు గాలి మురళి నా యుడు గ్రీవెన్స్ డే సందర్భంగా సోమ వారం రైతులు సమస్యలను పరిష్కరించా లని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ పల్లి కొండేశ్వరాలయంలో కోనేరు నిర్మాణానికి భూమిపూజ

### ఆలయంలో మరో చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం

**సత్యవేడు మేజర్ న్యూస్:** నాగలాపురం మండలం సురుటపల్లి లోని శ్రీ సర్వ మంగళ దేవి సమేత శ్రీ పల్లి కొండేశ్వరాలయ ఆవరణలో కోనేరు (పుష్కరిణి) నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఉదయం ఆలయ అర్చకులు, కంచి కామకోటి మఠం అర్చక స్వాముల బృందం సమక్షంలో సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించి కోనేరు కు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయంలో కోనేరు నిర్మాణానికి భూమి పూజ చేసి మరో చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు. కోనేరు నిర్మాణానికి భూమి పూజ చేసే మహద్భాగ్యం తనకు కలగడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. సత్యవేడు నియోజకవర్గానికి రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేస్తున్న తనకు ఎన్ని అవాంతరాలు ఎదురైనా శ్రీ పల్లి కొండేశ్వర స్వామి కృప తనపై ఉండడం వల్లే ధైర్యంగా ప్రజా సేవ చేస్తూ ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే భావోద్వేగానికి లోనయ్యారు. ఈ ఆలయం మరింత అభివృద్ధి చెందాలని ఇందుకోసం



తనవంతు కృషి ఎల్లప్పుడూ చేస్తూ ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ లత, ప్రధాన అర్చకులు కార్తికేయ గురుక్కల్, కంచి కామకోటి మఠం అర్చక స్వాముల బృందం, భక్తులు పాల్గొన్నారు.

## నిరుపేదలకి ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలి



**తిరుపతిప్రతినిధి మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పుత్తూరు మండలంలోని కోనేటి పాలెం , ఎన్టీఆర్ కాలనీ గ్రామస్తులు, జై భీమ్ సేన రాష్ట్ర వ్యవస్థాపకులు అధ్యక్షులు పవర్ పి రామచంద్రన్, జై భీమ్ సేన రాష్ట్ర నాయకులు ఎస్ సుధాకర్ ఆర్ఎస్ రఘు పాల్, పలని జిల్లా నాయకులు జాషువా శివ సురేష్ అబ్రహాం, చైతన్య, గౌతమ్, జై భీమ్ సేన మహిళా నాయకురాలు సుమతి పాల్గొన్నారు. సోమవారం తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో డిఆర్‌ఓని కలిసి కోనేటిపాలెంకు 1) శ్మశాన వాటిక స్థలం కేటాయించాలని, 2) కమ్యూనిటీ హాల్ కు స్థలం కేటాయించాలని, 3) లైబ్రరీ, అంబేద్కర్ విగ్రహానికి ఈ నాలుగింటికి స్థలాలు ఏర్పాటు చేయాలని అర్జీ ద్వారా తెలిపా. దాంతోపాటే ఇల్లు లేని నిరుపేదలకి సుమారు పదిమందికి ఇంటి పట్టాలు కేటాయించాలని కోరారు. పుత్తూరు మండలం నందిమంగళం రెవెన్యూ లెక్క దాఖలలో 6/1,199 సర్వే నంబర్లలో సుమారు ఒక ఎకరా భూమి ఉంది. ప్రభుత్వ భూమి ఈ భూమిని మేము అడుగుతున్న న్యాయబద్ధమైన కోరికలను తీర్చి వాటి ప్రకారం స్థలాలు కేటాయించాలని పదేపదే అడిగాము డిఆర్ఓ ఎమ్మార్వోతో ఫోన్ చేసి కేటాయించమని చెప్పారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ సేన నాయకులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## తల్లి ముర్రు పాలు బిడ్డకు శ్రేయస్కరం



**గూడూరు, మేజర్‌న్యూస్:** బిడ్డ పుట్టిన గంటలోపు తాగే తల్లిపాలు ఒక టీకా లాంటిదని, వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ పి శివ జ్యోతి పేర్కొన్నారు. ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం చెన్నూరు గిరిజన కాలనీ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహించారు. ఈ తల్లిపాల వారోత్సవాల్లో సూపర్వైజర్ శివ జ్యోతి పాల్గొని మాట్లాడుతూ తల్లి ముర్రు పాలు బిడ్డకు ఆరోగ్యమే కాకుండా వ్యాధి నిరోధక శక్తిని కూడా పెంచుతుందన్నారు. బిడ్డకు తల్లిపాలు ఇచ్చేటప్పుడు ప్రశాంతంగా ఉండాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో గర్భవతులు బాలింతలకు అందించే పౌష్టికాహారం ఆరోగ్యానికి శ్రేష్టమని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల పరిధిలో ఉన్న బాలింతలు గర్భవతులు పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఏ కళ్యాణి, జయలక్ష్మి, గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని సిద్ధవరం, గోవిందపల్లి, దొరువుకట్ట దైవాలదిబ్బ గ్రామాల్లో సోమవారం సూపర్ కార్యక్రమంలో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పళ్ళు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేశారు. పై కార్యక్రమాల్లో నల్లప రెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు చిల్లకూరు దశరధరామిరెడ్డి, ఎస్కే జలీల్ అహ్మద్,దువ్వూరు రామలింగారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి , తెలుగు యువత అధ్యక్షులు చల్లా సురేష్ బాబు, పాదర్తి కోటేశ్వర్ రెడ్డి, చంగల్ రాయలు, మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి, వెంకట్ శేషయ్య, ఎంపీటీసీ సభ్యులు దారా సురేష్, యస్ కె షంశుద్దీన్, వివిధ శాఖల అధికారులు, టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌లో పలు అర్జీలు



**వాకాడు మేజర్‌న్యూస్ :** మండల తహాశీల్దార్ కార్యాలయంలోని సోమవారం డిప్యూటీ తహశీల్దార్ ఎస్ కే రఫీ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డీటీ మాట్లాడుతూ మండలంలోని పలు పంచాయతీలు గ్రామాల నుండి వేరువేరుగా అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈఓ నసీం అలీ, ఆర్డబ్ల్యుస్ ఏఈ సుమాంజలి, అగ్రికల్చర్ అధికారి దీప, వివిధ శాఖ అధికారులు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు తది తరులు పాల్గొన్నారు.

## సిద్ధవరం సర్పంచి ఇంగిలాల సుజాత టీడీపీ లో చేరిక



**కోట మేజర్‌న్యూస్:** మండలంలోని సిద్దవరం గ్రామ సర్పంచ్ ఇంగిలాల సుజాత, రామయ్య, మరో 50 మంది సోమవారం గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సమక్షంలో వైకాపా నుంచి టిడిపిలో చేరారు. టిడిపి నాయకులు చిల్లకూరు దశరథ రామిరెడ్డి ఆధ్వర్యంలో వీరంతా టిడిపిలో చేరడం జరిగింది.

## మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డికి ఘన నివాళి



**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డికి వైకాపా ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల వైకాపా అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి ప్రసంగిస్తూ గోపాల్ రెడ్డి సర్పంచ్ గా చింతమాకులపల్లి గ్రామపంచాయతీ కి అనేక సేవలు చేశారని గుర్తు చేశారు. ఆయన మరణం పంచాయతీ ప్రజలతో పాటు పార్టీకి తీరని లోటు అని అన్నారు. అనంతరం గోపాల్ రెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ, మండల ఉపాధ్యక్షుడు నరసింహులు యాదవ్, సాదిక్ భాషా, వైకాపా మండల ఉపాధ్యక్షుడు జంగాలపల్లి రమణ ,శంకర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

### - చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు



**చిత్తూరు క్రైం మేజర్‌న్యూస్ :** స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో 55 ఫిర్యాదులు స్వీకరించినట్లు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు అన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా ఎస్పీ మణికంఠ చందోలు ను అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్, ఇంచార్జ్ అడ్మిన్ రాజశేఖర రాజు, డి.టి.సి డిఎస్పీ రాంబాబు లను కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ... ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలన్నారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం అని ఎస్పీ అన్నారు. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.

# స్విమ్స్ ఆధ్వర్యంలో జాతీయ అవయవదాన దినోత్సవం

### - అన్ని దానాల కన్నా అవయవ దానం మిన్న
### - స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డా ఆర్.వి.కుమార్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) నందు సోమవారం మధ్యాహ్నం 3.30 గంటలకు శ్రీ పద్మావతి ఆడిటోరియం నందు జాతీయ అవయవ దాన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్, స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్, శ్రీ పద్మావతి చిన్నిపిల్లల హృదయాల డైరెక్టర్. డా. శ్రీనాథ్ రెడ్డి, మెడికల్ సూపరింటిండెంట్ డా. రామ్, యూరాలజీ విభాగాధిపతి డా.అనీల్ కుమార్, అనస్థీషియా విభాగాధిపతి డా. అలోక్ సమంత్ రే, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగాధిపతి డా. శివరామ క్రిష్ణా అలైడ్ హెల్త్ సైన్స్ ప్రిన్సిపాల్ డా. మధుబాబు, ఫిజియోథెరఫి కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.మాధవి సంయుక్తంగా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ ప్రసంగిస్తూ ప్రతి సంవత్సరం ఆగస్టు 3వ తేదిన జాతీయ అవయవదాన దినోత్సవంను జరుపుకుంటామని, మనిషి మరణించిన కూడా వారి అవయవాల ద్వారా జీవించే భాగ్యం అవయవ దానం ద్వారా మాత్రమే సాధ్యమైతుందని పేర్కొన్నారు. అవయవ దానం రెండు రకాలు వుంటుందని, ఒకటి జీవించి వున్నప్పుడు, కిడ్నీ, లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్లలో ఆ వెసులుబాటు వుంటుందని, రెండవది బ్రెన్ డెడ్ అయిన వారు మిగిలిన అవయవాలను కొంత సమయం లోపు అవయవాలను ఉపయోగించుకోవచ్చు. స్వచ్ఛందంగా అవయవ దానం నమోదు చేసుకోదలచిన వారు https://notto.abdm.gov.in ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. అవయవదానంపై ఉన్న అపోహలు తొలిగించేందుకు విద్యార్థిని, విద్యార్థులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.శ్రీ పద్మావతి చిన్నిపిల్లల హృదయాల డైరెక్టర్ డా. శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ... శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాల నందు ఇప్పటి వరకు బ్రెయిన్ డెడ్ అయిన వారి నుండి 20 మందికి హార్ట్ ఆపరేషన్ చేశారు. అవయవదానం. చేయడంపై అపోహలు కలిగి వుంటారని వీరికి పారామెడికల్ సిబ్బంది, నర్సులు వారికి సరైన అవగాహన కల్పించి అవయవదానం చేసే విధంగా ప్రోత్సహించాలని తెలియజేశారు. జాతీయ అవయదాన వారోత్సవాలలో భాగంగా స్వచ్ఛందంగా అవయవదాన రిజిస్ట్రేషన్లు నమోదు చేసుకోవడం జరిగింది. వీరికి స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డా౹౹ ఆర్.వి. కుమార్ చేతులు మీదుగా సర్టిఫికేట్స్ ప్రధానం చేశారు.జాతీయ అవయవదాన వారోత్సవ కార్యక్రమానికి నిర్వహకులుగా ఎం.ఎస్. డబ్ల్యూ ప్రసాద్ వారి సిబ్బంది వ్యవహరించారు.

## జీఓ 26 అమలుకు చర్యలు తీసుకోవాలి

### - మంత్రి సత్య కుమార్ యాదవ్ కు రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ విజ్ఞప్తి



తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్: జీ.వో. నెం: 26 అమలకు చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం విజ్ఞప్తి చేశారు. సోమవారం రేణిగుంట విమానాశ్రయంలో మంత్రిని కలసి మాట్లాడుతూ నాయీబ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధి కోసం 1996లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 26ను విడుదల చేసిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో బార్బర్ పోస్టులు భర్తీ చేయడం వల్ల నాయీ బ్రాహ్మణులకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు విద్యా సమాగ్రి పంపిణీ



**పుత్తూరు, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు మునిసిపాలిటీ లోని చిన్నరాజుకుప్పం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు రాష్ట్రంలో విద్యా శాఖలో ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకూ విప్లవాత్మక మార్పులు చేస్తున్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ధనపాల్, చంద్ర యాదవ్, మధుసూదన్ రాజు,ఆదికేశవులు నాయుడు, గోవర్ధన్ నాయుడు, కుమార్ రెడ్డి, మణికంఠ, పోతుగుంట రమేష్, జనార్దన యాదవ్, పరందామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ ఆలయాలకు చేరిన సౌభాగ్యం మెటీరియల్

**తిరుపతి బ్యూరో,మేజర్‌న్యూస్ :** ఆగష్టు 08వ తేదీన వరలక్ష్మీ వ్రతం సందర్భంగా టీటీడీ, హిందూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్తంగా టీటీడీకి చెందిన 51 ఆలయాలలో సౌభాగ్యం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సౌభాగ్యవతులకు గాజులు, పసుపు, కుంకుమ, అక్షింతలు, పుస్తక ప్రసాదాలు సదరు 51 ఆలయాలకు చేరుకున్నాయి.వరలక్ష్మీ వ్రతం రోజున టీటీడీ ఆలయాలలో సౌభాగ్యం పేరుతో మహిళలకు గాజులు, పసుపు, కుంకుమ, అక్షింతలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న 51 ఆలయాలలో సౌభాగ్యవతులకు గాజులు, శ్రీ పద్మావతి అమ్మవారి కుంకుమ ప్యాకెట్లు, కంకణాలు, పసుపు దారాలు, శ్రీ పద్మావతీ అమ్మవారి లక్ష్మీ అష్టోత్తర శత నామావళి పుస్తక ప్రసాదాలను అందించనున్నారు.ఈ సందర్భంగా సుమంగళి ద్రవ్యాలను సౌభాగ్యవతులకు పంపిణీ చేసేందుకు ఓ అజ్ఞాత భక్తుడు విరాళంగా అందించిన 8 లక్షల గాజులు, 1.40 లక్షల కంకణాలు, 1.40 లక్షల పసుపు దారాలు, 1.40 లక్షల అమ్మవారి కుంకుమ ప్యాకెట్లు, అమ్మవారి లక్ష్మీ అష్టోత్తర శత నామావళి పుస్తక ప్రసాదాలను సదరు ఆలయాలకు చేరుకున్నాయి. సదరు ఆలయాల్లో వరలక్ష్మీ వ్రతం సందర్భంగా తిరుపతి నుండి పంపిన సౌభాగ్యం మెటీరియల్ ను సౌభాగ్యవతులకు అందించేందుకు ఆయా ఆలయాల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# సీటు ఓకే.. వసతి మాటేంటి స్వామి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీపద్మావతి జూనియర్ కళాశాల, శ్రీవెంకటేశ్వర జూనియర్ కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి విద్యార్థులకు మార్కులు ఆధారంగా సీట్లు కేటాయించారు. అయితే సీటు ఇచ్చారు కానీ వసతి మాటేంటి స్వామి అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. సీటు పొందిన విద్యార్థులకు వసతి కల్పించేందుకు టీటీడీ జూనియర్ కళాశాలల్లో త్వరలో హాస్టల్ సీట్లు పెంచేందుకు అధికారులు ముమ్మర కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. కళాశాలలో ప్రవేశపెట్టిన విద్యార్థులకు వసతి కల్పనకై కళాశాల ప్రతినిధులు పంపిన ఫైలు టీటీడీ ఈఓ ఛాంబర్‌కు చేరింది. అయితే ఆ ఫైలును పరిశీలించి చదువుకుంటున్న విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత టిటిడి ఉన్నతాధికలపై ఉంది. ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ఫైలు పట్ల నిర్లక్ష్యం చేయడంతో వారం రోజులు పాటు సీటు పొందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు వసతి కోసం వస్తుందో రాదోనన్న ఆందోళనలో కళాశాల చుట్టూ అయోమయంతో ప్రదక్షిణ చేస్తూ ఆందోళనకు గురవుతున్నారు. పద్మావతి, ఎస్వీ జూనియర్ కళాశాలల్లో అదనంగా 200సీట్లు పెంచాలని ప్రతిపాధనలు రాగా అధికారులు 100 సీట్లు పెంచేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.





కాగా జూనియర్ కళాశాలల్లో సీట్లు పెంచిన పక్షంలో త్వరలో జరిగే డిగ్రీ కళాశాలలో నూ హాస్టల్ వసతి పెంచాల్సి ఉంటుందనే విషయంపై అధికారులు ఆలోచిస్తున్నట్లు సమాచారం. అధికారులు ఇప్పటికైనా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షించి కళాశాల ప్రవేశించిన విద్యార్థుల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ప్రయత్నం చూపాల్సిన బాధ్యత అధికారులకు ఉంది. నేడో రేపో తుది నిర్ణయం వెలువడుతుందని విశ్వసనీయ సమాచారం.

### సీట్ల కోసం చెట్లకింద పడిగావలు

పద్మావతి, ఎస్వీ జూనియర్ కళాశాలల ఆవరణలో రాయలసీమ జిల్లాల నుంచి విచ్చేసిన విద్యార్థులు, తల్లిదండ్రులు గత 20 రోజులుగా కళాశాల, హాస్టల్ సీట్ల కోసం పడిగాపులు కాస్తున్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థు లకు మార్కులు తక్కువగా ఉండటంతో కళాశాలలో సీట్లు లభించలేదు. దీంతో ఏదో ఒక గ్రూప్లో మిగిలిన సీట్టైనా ఇవ్వక పోతారా అంటూ కళాశాల చుట్టూ తిరుగుతూ, చెట్ల కింద సేదదీరుతూ ఎదురు చూస్తున్నారు. టీటీడీ అధికారులు చొరవ చూపి త్వరగా హాస్టల్ సీట్ల పెంపుపై నిర్ణయం తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న సినీ నటుడు కిరణ్ అబ్బవరం

**తిరుమల, మేజర్‌న్యూస్:** వేంకటేశ్వర స్వామి వారిని కిరణ్ అబ్బవరం దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు ఆశీర్వచనం అందించి అధికారులు తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్క రించారు. ఆలయం వెలుపల కిరణ్ అబ్బవరం మీడియా తో మాట్లాడుతూ బాబు నామకరణం తిరుమలలో చేసేం దుకు వచ్చామని తెలిపారు. బాబుకి హను అబ్బవరం అని పేరు పెట్టినట్లు ప్రకటించారు. తిరుమలలో నామకరణం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. కే ర్యాంప్, చెన్నై లవ్‌స్టోరీ సినిమాలు చిత్రీకరణ సాగుతున్నాయన్నారు. ఈ నెల మరో సినిమా షూటింగ్ ప్రారంభం కానుందని తెలిపారు.



# తిరుపతి ఐఐటీని సందర్శించిన ఒడిశా గవర్నర్




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఒడిశా గవర్నర్ డాక్టర్ హరి బాబు కంభంపాటి తిరుపతి ఐఐటీ తిరుపతిని సందర్శించి, ఇన్స్టిట్యూట్ అధికారులు, డీన్లు, హెచ్ఓడీలతో సమావేశమయ్యారు. ఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ కెఎన్.సత్యనారాయణ గవర్నర్‌ను కలిసి గత దశాబ్ద కాలంగా ఇన్స్టిట్యూట్ అభివృద్ధిపై పౌనెంట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. తరువాత గవర్నర్ సభలో ప్రసంగిస్తూ, పార్లమెంటు సభ్యుడిగా బిజెపి అధ్యక్షుడిగా తన పదవీకాలంలో ఆంధ్రప్రదేశ్ విభజన/ పునర్వ్యవస్థీకరణ చట్టంలో భాగంగా జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఇన్స్టిట్యూట్‌లను మంజూరు చేశారని ప్రారంభ వ్యాఖ్యలు చేశారు. నేడు అన్ని సంస్థలు వెలుగులోకి వచ్చి బాగా రాణించడం చూసి ఆయన సంతోషంగా ఉన్నారు. ఎన్ఈపి 2020 అమలు, కేసులను సకాలంలో పరిష్కరించడం, పరిశ్రమలతో భాగస్వామ్యంతో మరిన్ని నైపుణ్య అభివృద్ధి కోర్సులను అందించడం, సంస్థ గుర్తించిన ప్రాంతంలో ప్రతి అధ్యాపకుడు సంవత్సరానికి ఒక మొక్కను నాటేలా ప్రోత్సహించడం, మొక్కలు కార్బన్ డేటింగ్ మొదలైన వివిధ అంశాలపై ఆయన సంస్థకు సూచించారు. ఒడిశాలో అనేక విశ్వవిద్యాలయాలకు సందర్శకుడిగా ఛాన్సలర్‌గా గవర్నర్ దేశవ్యాప్తంగా ఉన్నత విద్యలో పరిణామాలను తెలుసుకోవడానికి ఒడిశా, ఇతర రాష్ట్రాలలోని అన్ని సంస్థలను సందర్శిస్తున్నారు. ఐఐటి క్యాంపస్‌లో డిఎస్టి స్థాపించిన టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ ఆన్ ప్రెసిషన్ టెక్నాలజీని సందర్శించారు. ఐఐటి డైరెక్టర్, తిరుపతి జాయింట్ కలెక్టర్, రిజిస్ట్రార్ ఐఐటి తిరుపతి, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఐఐటి తిరుపతి గవర్నర్‌తో పాటు ఉన్నారు.

# లారీని ఢీకొన్న బస్సు.. క్లీనర్ దుర్మరణం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట సమీపంలోని ఎన్‌హెచ్ 16జాతీయ రహదారిపై చోటు చేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఒంగోలు నుంచి బెంగుళూరుకు 30 మంది ప్రయాణికులతో వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు పట్టణంలోని కేఎంఆర్ ఫంక్షన్‌హాల్ ఎదురుగా జాతీయ రహదారిపై వెళుతున్న బొగ్గు లారీని వెనుక నుంచి ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు క్లీనర్ దుర్మరణం చెందగా డ్రైవర్ సురేష్‌రెడ్డితో పాటు బస్సులో ప్రయాణిస్తున్న మరోపదిమంది ప్రయాణికులకు గాయాలైయ్యాయి. సమాచారం అందుకున్న సీఐ బాబి తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన వాహనాలు రోడ్డుపై నిలిచి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో క్రేన్ల సహాయంతో వాహనాలను పక్కకు తొలిగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాబి తెలిపారు.





# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 30 వినతులు

### డిప్యూటీ కమిషనర్ అమరయ్య



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 30 వినతులు వచ్చాయని డిప్యూటీ కమిషనర్ అమరయ్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 17మంది తమ సమస్యలు తెలుపగా, 13 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. పూలవాని గుంట, గొల్లవాని గుంట వద్ద వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, చెన్నారెడ్డి కాలనీలో నీటి వ్యాపారం చేయడం వలన తమకు నీరు లేదు పరిష్కరించాలని, డ్రైనేజీ కాలువలు మరమ్మత్తు చేయించాలని, దొడ్డాపురం వీధిలో పొంగి పొర్లుతున్న కాలువల సమస్య పరిష్కరించాలని, నాలుగు సంవత్సరాల క్రితం పైప్ లైన్ తీసుకున్న ఇంకా నీటి సరఫరా లేదని, కొటకొమ్మల వీధిలో అనధికార హోటల్ నడుపుతున్నారు అడ్డుకోవాలని, రుయా నుండి ఇస్కాన్ రోడ్డులో ప్లాట్ ఫామ్ మీద ఎక్కువ ఆక్రమణలు ఉన్నాయి తొలగించాలని కోరారని తెలిపారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డిఈలు, ఏసిపిలు, శానిటరీ సూపర్ వైజర్లు ఉన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల వేంకటేశ్వరస్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపి విరామ సమయంలో కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్, ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, మాజీ మంత్రి నారాయణస్వామిలు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అంంచగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. అనంతరం ఆలయం వెలుపల గృహ నిర్మాణ శాఖ మంత్రి కోలుసు పార్థసారథి మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో అధిక వర్షపాతం నమోదైనందున రిజర్వాయర్లన్నీ నిండి నీళ్లతో కళకళలాడుతున్నాయని, అలాగే రైతులు కూడా వ్యవసాయం పాడి పాడిపంటలు బాగుండాలని భగవంతున్ని ప్రార్థించానన్నారు. అలాగే ముఖ్యమంత్రి ఆలోచన దృష్ట్యా 2047 విజన్ ఏదైతే స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా రాష్ట్రంలోని యువత అందరూ అభివృద్ధి చెందాలనే దిశగా తపిస్తున్నారని ఆయన కల నెరవేరాలని భగవంతున్ని ప్రార్థించానన్నారు. ప్రజలందరూ వారి వారి కుటుంబాలలో శాంతి యుత జీవనం గడపాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకున్నానని అన్నారు.





# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో త్వరలో 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మించడానికి రూ.194 కోట్లు నిధులు మంజూరు చేసి, ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో నిర్మాణం కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి అలత్తూరు గ్రామపంచాయతీ ఈడిగపల్లి గ్రామం, విలేజ్ హెల్త్‌క్లినిక్ 20.80 లక్షలతో నిర్మించిన భవనాన్ని ప్రభుత్వ విప్, జిడి నెల్లూరు ఎమ్మెల్యే వి.ఎం.థామస్‌తో కలసి ప్రారం భించారు. మంత్రి మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఇంటింటికి వైద్య సేవలు అంంచ డంలో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ 2017 సంవత్సరంలో విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని, ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం సహకారంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్‌లు విలేజ్‌హెల్త్ క్లినిక్‌లను ఏర్పా టు చేసి ప్రజలకు ఇంటి వద్దకే వైద్యసేవలు అందించే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. ప్రతి విలేజ్ హెల్త్ క్లినిక్‌లో గల



కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఏఎన్ఎంలు, ఆశాలు ఇంటింటి పరిశీలనకు వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న వారిని మెడికల్ ఆఫీసర్ వద్దకు అవసరమైతే సిహెచ్‌సికి తీసుకెళ్లి వైద్యం అందిస్తామన్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్ ద్వారా 14రకాల వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు 105 రకాల మందులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. స్టెమి కార్యక్రమం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో గుండె సమస్యలతో ఆసుపత్రికి చేరుకున్న వారికి రూ.45వేల విలువ గల ఇంజక్షన్‌ను ప్రభుత్వం ఉచితం గా అందించి ప్రాణాలను కాపాడడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా గుండె సమస్యతో అత్యవసర పరిస్థితులో ఆసుపత్రికి చేరుకున్న 3,200 మందిలో 3,918మంది ప్రాణాలను రక్షించామన్నారు. రాష్ట్రానికి 10,032 విలేజ్ హెల్త్ క్లినిక్‌లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసి అవసరమైన ఆర్థిక సహాయంను 14, 15 ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రానికి కేటాయించగా, గత ప్రభుత్వం ఆ నిధులను దారి మళ్లించి, ఉపాధి హామీ పథకానికి కేటాయించిన నిధులతో కేవలం 3,000 విలేజ్ హెల్త్ క్లినికల్ మాత్రమే ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాకారి సుధారాణి, సిహెచ్ఓ ఆర్.రేష్మి, రాజేశ్వరి, గౌరీ, సిబ్బంది పాల్గొన్నారు.

# తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం తనిఖీ

**తిరుమల మేజర్‌న్యూస్:** తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో టిటిడి భక్తులకు అందిస్తున్న అన్న ప్రసాదాల నాణ్యత, రుచిని టీటీడీ ఈవో జె.శ్యామలరావు అదనపు ఈవో వెంకయ్య చౌదరితో కలిసి సోమవారం తనిఖీ చేశారు. ఈఓ టిటిడి అందిస్తున్న అన్న ప్రసాదాల రుచి, నాణ్యతపై భక్తుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. భక్తులు టిటిడి అందిస్తున్న అన్న ప్రసాదాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు ఈవో, అదనపు ఈవోతో కలసి అన్న ప్రసాద భవనంలో అన్న ప్రసాదాలు స్వీకరించారు. తరువాత కియోస్క్ మిషన్ ద్వారా ఎస్వీ అన్నప్రసాద ట్రస్ట్ కు విరాళం అందించారు. అనంతరం ఈవో అన్నప్రసాద భవనంలోని క్యూలైన్లు, పరిశుభ్రత, ముడి సరుకుల నిల్వ గది తదితర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. తర్వాత ఈవో గ్యాస్ ప్లాంట్ ను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అన్న ప్రసాదం డిప్యూటీ ఈవో రాజేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న మంత్రి కొలుసు పార్థసారథి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంత్తో సత్కరించారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో వర్షపాతం నమోదైనందున రిజర్వాయర్లన్నీ నిండి నీళ్లతో కళకళలాడుతున్నాయని, అలాగే రైతులు కూడా వ్యవసాయం పాడి పాడిపంటలు బాగుండాలని భగవంతున్ని ప్రార్థించానని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి ఆలోచన దృష్ట్యా 2047 విజన్ ఏదైతే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా రాష్ట్రంలోని యువత అందరూ అభివృద్ధి చెందాలనే దిశగా తపిస్తున్నారని ఆయన కల నెరవేరాలని భగవంతున్ని ప్రార్థించానని అన్నారు. అదే కాకుండా రాష్ట్రంలో ఎక్కడా కూడా విద్వేషాలు ప్రబలకుండా, ఎవరైనా విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా అటువంటి ప్రయత్నాలను భగవంతుడు అణగదొక్కే ప్రయత్నం చేయాలని ప్రజలందరూ వారి వారి కుటుంబాలలో శాంతియుత జీవనం గడపాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకున్నానని అన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న తమిళ సినీ నటుడు సూర్య

తిరుమల వేంకటేశ్వర స్వామి వారిని తమిళ సినీ నటుడు సూర్య దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చ్లెంచుకు న్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపం లో వేదపండితులు వేదా శీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల హీరో సూర్యని చూసేందుకు సెల్ఫీ లు దిగేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు.



# మహిళలకు విద్య కల్పించడమే వివేకానందుడి లక్ష్యం : డాక్టర్ వెంగమ్మ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** స్వామి వివేకానంద 39ఏళ్లు జీవించి నా, కొన్ని తరాలకు సరిపడా స్ఫూర్తిని ఇచ్చారని కర్నాటక అకాడెమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఎస్వీయూ వైస్‌చాన్సలర్, స్విమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ బి.వెంగమ్మ తెలిపారు. రామకృష్ణ మిషన్ ఆశ్రమ దశమ వార్షికోత్సవంలో రెండవరోజు మహిళలు యువజన సమ్మేళ నంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ మహిళలకు విద్య కల్పించడమే వివేకానందుడి లక్ష్యమన్నారు. మహిళ లు ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలని పిలుపు నిచ్చారు. లక్ష్యాలను సాధించడానికి ఆత్మవిశ్వాసం ముఖ్యమని అన్నారు. దీనికి పుస్తకాలు ఉండవని, కానీ మనలోనే ఆత్మవిశ్వాసం కలుగజేసుకోవాలని తెలి పారు. నేటి మహిళల జీవన విధానం సమతుల్యంగా సాగాలంటే ఆత్మ విశ్వాసం అవసరమని అన్నారు. మీలో ఆత్మనిర్భరం కలిగి ఉంటేనే ఆత్మ విశ్వాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మనస్సును పాజిటివ్ ఆలోచనలకు అలవాటు చేయాలన్నారు. మనకు తగిన లక్ష్యాలను ఎంపిక చేసుకుని సాధించాలని, అలవు కాని లక్ష్యాలను ఎంపిక చేసుకోవద్దని అన్నారు. డాక్టర్ అబ్దుల్ కలాం చెప్పినట్టు వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఎస్వీ వేదిక్ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ రాణి సదా శివ మూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి విజయం వెనుక ఒక మహిళ ఉంటుందని అన్నారు. ఇచ్ఛా, జ్ఞాన, క్రియా శక్తిలు మహిళలు కలిగి ఉండాలని తెలిపారు. డాక్టర్ వెంగమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఆయన ఇంకా వేదకాలం వెలుగులో స్త్రీల ఆత్మ విశ్వాసాన్ని ఎలా పెంపొందించు కోవాలి అనే అంశంపై ప్రసంగిం చారు. ఇంకా నెల్లూరు రామకృష్ణ మిషన్ కార్యదర్శి హృదానందజీ మహరాజ్, రుయా హాస్పిటల్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. నిర్మల, రామకృష్ణ మిషన్ విజయవాడ సహాయ కార్యదర్శి శితికంఠా నందజీ మహరాజ్‌లు ప్రసంగించారు. ఈ కార్యక్రమానకి రామకృష్ణ మిషన్ తిరుపతి కార్యదర్శి సుకృతానందజీ మహరాజ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ కళాశాలలు, పాఠశాలల నుంచి విద్యార్థినులు పాల్గొన్నారు.

# సింగల్ విండో అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టిన గోపాల్

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** సోమవారం శాంతిపురం కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆవరణంలో సింగల్‌విండో అధ్యక్షులుగా ఎస్.గోపాల్ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సభ్యులుగా ఎస్ దాము, వి.హరికుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుండి శాంతిపురంబస్టాండు ఎన్టిఆర్ విగ్రహం వరకు భారీగా తరలి వచ్చిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు బాణ సంచా కాలుస్తూ ర్యాలీ నిర్వహించారు. మేళతాళాలతో సింగల్‌విండో కార్యా లయం చేరుకొని. అధికారులు సీఈఓ శివారెడ్డి రాజేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు వారి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారాన్ని చేపట్టారు. ప్రమాణ స్వీకారం అనంతరం తెలుగుదేశంపార్టీ నాయకులు నూతనంగా ఎన్నుకున్న సింగల్ విండో అధ్యక్షునికి పూలమాల వేసి సార్వలతో సత్కరించారు. అనంతరం ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలన్నీ ప్రజలకు అందించేవిధంగా చూస్తామన్నారు. సింగల్‌విండో అధ్యక్షులు ఎస్.గోపాల్ మాట్లాడు తూ నన్ను నమ్మి నాకు ఈ పదవి ఇచ్చినా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు నాతోటి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు. ఎల్ల వేళలా రుణపడి ఉంటా ను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు డాక్టర్ సురేష్, మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ నాయుడు ఉదయ్ కుమార్ విజయ్ కుమార్ కేశవులు, పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు జయరాం మహిళా అధ్యక్షురాలు శ్యామల కిషోర్ ప్రజలు పలువురు పాల్గొన్నారు.









## టిటిడికి ఎలక్ట్రిక్ స్కూటర్ విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** విజయవాడకు చెందిన క్వాంటం ఎనర్జీ లిమిటెడ్ ఎండిలు శ్రీనివాస్, చక్రవర్తి సోమవారం రూ.1.05 లక్షల విలువైన ఒక బిజినెస్ ఎక్స్ పీ ఎలక్ట్రిక్ స్కూటర్ టిటిడికి విరాళంగా అందించారు.ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట స్కూటర్ పూజలు నిర్వహించి టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరికి స్కూటర్ తాళాలు అందించారు.ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



**సూళ్ళూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట బస్టాండ్‌లో సోమవారం లయన్స్ క్లబ్ అఫ్ సూళ్లూరు పేట షార్ వారి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, లయన్స్ క్లబ్ సభ్యులు ఏడుకొండలు మనమడు చిన్నారి ప్రనవ్, పుట్టిన రోజు ను పురస్కరించుకొని ఈ అన్నదానం చే యడం జరిగింది, లయన్స్ క్లబ్ అడ్మినిస్ట్రేటర్ ఆదిశేషా రెడ్డి , అధ్యక్షులు లలిత ,కార్యదర్శి అరుణకుమారి,ట్రెజరర్ జానకి రెడ్డి పర్యవేక్షణలో అన్నదాన కార్యక్రమాన్ని జరిపించారు. క్లబ్ సభ్యులు రఘురామి రెడ్డి, అప్పారావు, అంకుల్ రావు, మురళీధర్, వసుంధర, సంగీత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విరాళం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు హైదరాబాద్ వాస్తవ్యులు లక్ష్మీ ప్రసన్న పాసం దంపతులు రూ.50,116 వారి కుమార్తె కుమారి నిత్య తన్వి పాసం పేరు పై రూ.50,116 దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి విరాళంగా దేవస్థానం కార్యనిర్వాహణాధికారి టి.బాపిరెడ్డికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మన్న సముద్రం గ్రామంలో ఇద్దరు కానిస్టేబుళ్లుగా ఎంపిక

**ఏర్పేడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని మన్న సముద్రం నుంచి ఇద్దరు యువకులు కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు. జి.గురవయ్య( తిరుపతి అర్బన్-45), సి.చంద్ర సాయి( తిరుపతి అర్బన్ -49) లు ఇద్దరూ కూడా కష్టపడి కానిస్టేబుల్‌గా ఎంపిక కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పదవ తరగతి 2011 బ్యాచ్ కు చెందిన ఇద్దరు కూడా క్లాస్మేట్స్ కావడం గమనార్హం. రెండు కుటుంబాల కూడా కూలి జీవనంతో సాగించే నేపథ్యం ఉండడంతో యువకులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కానిస్టేబుల్ పరీక్షల్లో ఎంపికై ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకున్నారు. గురవయ్య సోదరుడు జి.శివచంద్ర అదే కుటుంబం నుంచి ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా మండల కేంద్రమైన ఏర్పేడు లో విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం సత్యవేడుకు బదిలీపై వెళ్లారు.మన సముద్రం గ్రామంలో కానిస్టేబుల్ గా ఎంపికైన ఇద్దరు యువకులు జి గురవయ్య సి చంద్ర సాయి లను మన సముద్రం కు చెందిన యువకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## రామారావు టిఫిన్ సెంటర్ ఓనర్ రామకృష్ణకు శ్రద్ధాంజలి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** పట్టణంలోని బహదూర్ పేట రామారావు టిఫిన్ సెంటర్ అధినేత బొప్పే రామకృష్ణ అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పత్తి మణి ,సాధన మున్నా రాయల్, బుల్లెట్ జయశ్యామ్,కంట ఉదయ్ కుమార్ సంతాపం తెలియజేశారు.

## రాజకీయ కక్షతో దళిత విద్యుత్ కార్మికుడిను తొలగింపు

**రామచంద్రపురం మేజర్ న్యూస్ :** వైయస్సార్సీపి సానుభూతిపరుడనే నెపంతో ఓ దళిత విద్యుత్ కార్మికుడిని.స్థానిక కూటమి ప్రజాప్రతినిధుల ప్రలోభాలతో విధులు నుండి తొలగించిన వైనం.బాధితుడి కథనం మేరకు తాను మండలంలోని చల్లావారి పల్లి గ్రామానికి చెందిన %ఖ% ప్రతాప్,స్థానిక 33/కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ వెంకట్రామాపురంలో, కాంట్రాక్ట్ పద్ధతి ద్వారా నియామకమై,షిఫ్ట్ ఆపరేటర్ గా గత 5 సంవత్సరాలుగా సేవలందిస్తున్నానని.అయితే కొన్ని రోజుల క్రితం పై అధికారుల తనను విధుల నుంచి తొలగించారని, తనపై రాజకీయ కక్షతో నిరాధారమైన ఆరోపణలు చేసి తనను విధులనుండి తొలగించారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.తనకు జరిగిన అన్యాయంపై బాధితుడు నెలరోజుల క్రితం తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశానని,అయినా ఫలితం లేకపోయిందని,ఇప్పటికైనా తనపై ఆరోపణలు పరిశీలించి తనకు తగిన న్యాయం చేయాలని.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బాధితుడు జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. బాధితుడుతో పాటు విద్యుత్ కార్మిక సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. సుధాకర్, తిరుపతి జిల్లా జాయింట్ సెక్రటరీ వెంకట సుబ్బయ్య, ట్రెజరర్ ఏ. రాజు, పుత్తూరు డివిజన్ నాయకులు మునిరామా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అర్జీని నిర్ణీత గడువు లోపల పరిష్కారం : కడ ప్రాజెక్ట్ డైరెక్టర్

**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) ఆధ్వర్యంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడింది. ఈ సమావేశానికి కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ నేతృత్వం వహించారు. వివిధ శాఖల మండల, డివిజనల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పింఛన్లు, భూమి సమస్యలు, ఉద్యోగ సమస్యలు, ఆరోగ్య సమస్యలు తదితర ప్రజలనుండి అభ్యర్థనలు స్వీకరించబడ్డాయి. సమస్యలను వినతిపత్రాల రూపంలో తీసుకుని సంబంధిత శాఖలకు పంపించారు.అనంతరం అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అనేక సమస్యలు స్వీకరించుచున్నామని సాధ్యమైన వాటిని వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ప్రజా



సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలలో పెండింగ్లో ఉన్న ఆర్జీలను సకాలంలో పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక దిష్టి సారించాలన్నారు. ప్రతి అర్జీని నిర్ణీత గడువు లోపల పరిష్కరించాల్సి ఉంటుందని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలిపారు.

## 5, 6 తేదీల్లో జిల్లాలో ఏపీ స్టేట్ ఫుడ్ కమిషన్ మెంబర్ పర్యటన

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఏపీ స్టేట్ ఫుడ్ కమిషన్ మెంబర్ ఆగస్టు 5, 6 తేదీలలో జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ సోమవారం ఒక ప్రకటన తెలిపారు. ఏపీ స్టేట్ ఫుడ్ కమిషన్ మెంబర్ ఈ నెల 5, 6 తేదీలలో తన పర్యటనలో భాగంగా చిత్తూరు జిల్లాలోని ఎఫ్ పి షాపులు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టలను తనిఖీ చేయనున్నారని జిల్లా కలెక్టర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉగ్రాణం భాస్కరమ్మ, కుంట్రపాకం నిరంజన్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** పట్టణంలో ఇటీవల అనారోగ్య సమస్యలతో ఉగ్రాణం భాస్కరమ్మ, కుంట్ర పాకం నిరంజన్ మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని స్థానిక నాయకులతో కలిసి చంద్రగిరి లోని వారి స్వగృహాలకు వెళ్లి చిత్రపటాలకు పూలమాలలు వేసినివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని... వీరి కుటుంబాలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలోనాయకులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, గౌస్ బాషా,రూపరామమూర్తి,ఏజిపల్లి బాల, రమేష్ రెడ్డి, ధనంజయ రెడ్డి ,మొక్కల చంద్రశేఖర్ రెడ్డి,సునీల్‌తో పాటు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టిని బిడ్డకు మురికిపాలు తాగిస్తే తల్లి బిడ్డ ఆరోగ్యం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** గర్భం దాల్చిన మహిళ కాన్పు అయిన వెంటనే బిడ్డకు ముర్రిపాలు తాగిస్తే తల్లి బిడ్డ ఆరోగ్యవంతులుగా ఉంటారని అంగన్వాడీ సిడిపివో శోభారాణి అన్నారు. కార్వేటినగరం మండలం టికేం పేట పంచాయతీలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు పురస్కరించుకొని సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తల్లిపాలు తాగడం వలన ఉపయోగాలు వివరించారు. అనంతరం పాఠశాల చదివి విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. అంగన్వాడీ కార్యకర్త నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దండి

**- జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి. గౌరీ శంకర్రావు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా ముఖ్య కమిషనర్, జిల్లా విద్యాశాఖాధికారి కె వి ఎం కుమార్ ఆదేశాల మేరకు తిరుచానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో కెపాసిటీ బిల్డింగ్ వర్క్ షాప్ విధి విధానాలపై ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా 37 మంది స్కౌట్ మాస్టర్లు, 23 మంది గైడ్ కెప్టెన్లు, హాజరయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి. గౌరీ శంకర్రావు హాజరై హిస్టరీ ఆఫ్ స్కౌటింగ్, అడ్వాన్స్మెంట్ స్కీమ్స్, పేట్రియాటిజం లీడర్షిప్ క్వాలిటీస్, యూనిట్ నిర్వహణ, రికార్డ్స్, రిజిస్టర్స్ అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ట్రైనింగ్ కమిషనర్ జి. వెంకటేశ్వర్లు, జిల్లా ఇంచార్జి కార్యదర్శి జి. విజయకుమార్, ఎం. జయరామ, స్కౌట్స్ మాస్టర్లు పి. మునిరత్నం, ఇ. వెంకటేశులు పాల్గొన్నారు.

## కూటమి నాయకులు చిత్రపటాలకు పాలాభిషేకం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఓటమి పరిపాలనలో నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో భాగంగా చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయడంపై 6 వార్డు చేనేత కార్మికులు ప్రతినిధి గురజాల పద్మజ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా చేనేత కార్మికులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. చేనేత కార్మికుల కష్టాలను గుర్తించి సాధారణ మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇచ్చినందుకు చేనేత కార్మికుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 70 వేల చేనేత కార్మిక కుటుంబాలకు ఈ ఉచిత విద్యుత్ పథకం ద్వారా ఎంతో లబ్ధి చేకూరుతుందని అన్నారు. చేనేత కార్మికుల కష్టాలను గుర్తించి ఇచ్చిన మాట ప్రకారం ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు తీర్థం వెంకటేశ్వర్లు, నీలి వెంకటేశ్వర్లు, పైడి చంద్ర బాబు, ఆదిన మునిరాఘవులు, సప్రం గరటయ్య, బత్తల సుబ్రహ్మణ్యం, బత్తల వెంకటేశ్వర్లు, బశాబత్తిని మోహన్, యుగంధర్, లీలా, మీనా, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్య పేదలకు ఆమడ దూరం



**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బడుగు బలహీనవర్గాల ప్రజలను ఉన్నత విద్యకు కూటమి ప్రభుత్వం నూతన విద్యా విధానంతో ఆమడ దూరం చేస్తుందని, విద్యారంగ పరిరక్షణకు పోరాటాలతోనే సాధ్యమవు తుందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ఓ ప్రైవేటు పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ప్లీనరీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై నూతన విద్యా విధానంతో నూతన విద్యా విధానంతో బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని మండిపడ్డారు. గ్రామాలలో అనేక పాఠశాలలు మూతవేయడంతో అక్కడ విద్యార్థులు ప్రాథమిక విద్యకు నోచుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి నాయకులు విద్య సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎ జిల్లా అధ్యక్షకార్య దర్శులు అక్బర్, భగత్ రవి, జిల్లా ఉపాధ్యక్షులు అశోక్, తేజ, యూని వర్సిటీ కార్యదర్శి వినోద్, సహాయ కార్యదర్శి ఉమేష్, జిల్లా నాయ కులు నరసన్న, శివ, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలోశ్రీ కొండమల్లీ శ్వర స్వామి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి అభిషేక పూజలు చేశారు.సోమవారం శ్రీ కొండమల్లీశ్వర స్వామినిప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.




## నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ

**కుప్పం, మేజర్‌న్యూస్ :** ద్రావిడ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు క్లాస్ రూమ్ కాంప్లెక్స్ లో విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ జరిగింది. రాజమండ్రిలో ప్రత్యేకంగా తయారు చేయించిన నందమూరి తారక రామారావు విగ్రహాన్ని విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య ఎం.దొరస్వామి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్రావిడ భాషా సంస్కృతుల పట్ల నందమూరి తారక రామారావుకి ఉన్న విశేషమైన అనురాగం వల్లనే ఈ విశ్వవిద్యాలయ స్థాపనకు అయన శ్రీకారం చుట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. కిరణ్ కుమార్, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య కే. శ్యామల, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య విజయవర్ధిని, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హరికృష్ణ, యూనివర్సిటీ ఇంజనీర్ ఎంసి.రఘుపతి, ఆచార్యులు, ఉద్యోగస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వంత పార్టీ వైకాపాలోకి చేరిన కుమార్ రాజా



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ నుంచి వైసీపీలోకి ఈనెల 3న చేరిన కుమార్ రాజా మరల సొంతగూటికి చేరుకున్నారు. మండలంలోని శెట్టిపేట పంచాయతీ తోటకూరపల్లికి చెందిన కుమార్ రాజు తొలి నుంచి తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నారు. పలువురి ప్రలోభాలికి గురై అనివార్య కారణాల వల్ల వైసీపీలోకి చేరడం జరిగిందని అయితే సొంత తల్లికి మోసం చేయడం తగదని తెలుసుకొని మరల తెలుగుదేశం పార్టీలో చేరినట్లు కుమార్ రాజు తెలిపారు. తన తప్పు తెలిసి వచ్చిందని ఈ మేరకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి, సీనియర్ నాయకులు పురుషోత్తం రాజు ,లక్ష్మణ రాజు (పతి రాజు) , మాదిరాజు ప్రదీప్ రాజు, శ్రీధర్ రాజు (గిరి రాజు) , శంకర్ రాజు ,తదితరుల ఆధ్వర్యంలో తెలుగుదేశం కండువా కప్పుకుని పార్టీలోకి చేరినట్లు ఆయన వివరించారు. ఇకపై తన జీవితకాలం తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతానని కుమార్ రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పవన్ కుమార్, అర్జున్ రాయల్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక కళాశాలలో విద్యార్థులకు ట్రిబుల్ ఐటీ, జేఈఈ వంటి పోటీ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్సు విద్యార్థులకు అందించారు. పోటీ ప్రపంచంలో విద్యలో రాణించి ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పరిమళ, ఉపాధ్యాయులు అమర్నాథ్ రెడ్డి, ఆనంద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల జాగ్రత్తలు అవసరం-ఎంపీడీవో



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** కీటకాలు ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వెదురుకుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తం అన్నారు. సోమవారం వెదురుకుప్పం మండల పరిషత్ కార్యాలయంలో పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ కీటకాల ద్వారా సంక్రమించే డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఓహెచ్‌ఎస్ఆర్ ట్యాంకులు శుభ్రపరచడం, ఫ్లోరినేషన్ కార్యక్రమాలు చేపట్టవలసినదిగా ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో వైద్యాధికారి కృష్ణ చైతన్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గాయత్రి, సిహెచ్ఓ మధుసూదన్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, సూపర్వైజర్ మోహన్ మురళి, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పనిభారంతగ్గించండి అంగన్వాడీ కార్యకర్తల ఆవేదన

**శాంతిపురం, మేజర్ న్యూస్:** అంగన్వాడీలకు అప్స్ వల్ల పని భారం పెరుగుతుంది పనిచేయని మొబైల్స్ తో యాప్స్ తో వర్క్ చేయడం చాలా ఇబ్బందిగా ఉందని శాంతిపురం ప్రాజెక్ట్ మండల కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తలు అందరూ మొబైల్స్ తీసుకొచ్చి రిటర్న్ చేశారు అన్ని అప్స్ కలిపి ఒక్క యాప్‌గా చేయమని కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న యాప్స్ సంఖ్య పెంచి పని భారం పెంచుతున్నారేగాని తగ్గించడం లేదని అంగన్వాడి కార్యకర్తలు కొత్తగా వచ్చిన యాప్స్ తో ఎఫ్ఆర్ఎస్ పెట్టారు ఈఎఫ్ఆర్ఎస్ వల్ల ఫేస్ రికగ్నైజేషన్ చేసి టిహెచ్ఆర్ ఇవ్వాలి బెనిఫిషరీ వచ్చినప్పుడు సిగ్నల్స్ పనిచేయకపోవడం సర్వర్ ఇష్యూ రావడము చాలా ఇబ్బందులు పడుతున్నాము అని ప్రీస్కూల్ సక్రమంగా జరపలేకపోతున్నాము ఆప్స్ వల్ల చాలా పని భారం పెరుగుతుందే గాని తగ్గడం లేదు ఇది చాలక ఇప్పుడు కొత్త యాప్ ఒకటి పెడుతున్నారు ప్రధానమంత్రి మాతృ వందన యోజన కొత్త ఆప్ కూడా పెడుతున్నారు దానివల్ల చాలా ఒత్తిడి ఎక్కువగా ఉంది అంగన్వాడి కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు శాంతిపురం ప్రాజెక్టు పరిధిలోని రామకుప్పం మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో శాంతిపురం మండల యూనియన్ అధ్యక్షులు శోభ రామకుప్పం అధ్యక్షురాలు పాల్గొన్నారు.

## తిరుపతి, ఎస్వీ వైద్య కళాశాలలో అంటువ్యాధుల పై వైద్యులకు అవగాహన కార్యక్రమం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఆరోగ్య శాఖ చేపట్టిన NCD 4.0%(నాన్ కమ్యూనికేబులర్ డీజీసెస్) స్క్రీనింగ్ ప్రోగ్రామ్ యొక్క భాగంగా, నేషనల్ ప్రోగ్రామ్ కోసం తోట్ (ట్రైనింగ్ అఫ్ ట్రైనర్స్ శిక్షణ శిబిరం సోమవారం వైద్య కళాశాలలో ఘనంగా ప్రారంభమైంది.ఈ శిక్షణ ప్రసూతి స్త్రీరోగ శాఖ, డెంటల్ శాఖకు చెందిన నిపుణులైన వైద్యులకు ప్రత్యేకంగా నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమాన్ని ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు ప్రిన్సిపాల్ జి రవి ప్రభు రుయా సూపరింటెండెంట్ డాక్టర్ జె రాధ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత ఆరోగ్య పరిరక్షణ వ్యవస్థలో అంటు వ్యాధులు కానీ వ్యాధులు (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్‌ను) ముందుగానే గుర్తించి చికిత్స కల్పించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.?ఈ శిక్షణలో బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ ఓరల్ క్యాన్సర్ వంటి ప్రధానంగా దృష్టిలో ఉంచుకుని స్క్రీనింగ్ విధానాలు, గైడ్‌లైన్స్, కమ్యూనిటీ లెవెల్ అవగాహన కార్యక్రమాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతోంది.?ఈ శిక్షణ ద్వారా వైద్యులు తమ సిబ్బందికి కూడా తగిన విధంగా శిక్షణనిచ్చే ట్రైనర్స్ గా తయారు కానున్నారు, తద్వారా రాష్ట్రవ్యాప్తంగా యన్ సి డి స్క్రీనింగ్ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక వైద్య విభాగ అధిపతి డాక్టర్ సునీత, వైద్యులు, జిల్లా లోని వైద్య అధికారులు, పీజీ వైద్య విద్యార్థులు, పాల్గొన్నారు.



## పారిశుద్ధ్యంకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వండి : మేయర్ ఆముద

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగర పాలక సంస్థ పరిధిలో జరుగుతున్న మురుగునీటి కాలువ నిర్మాణాలను మేయర్ ఎస్ అముద పరిశీలించారు. సోమవారం నగర పాలక పరిధిలోని 39వ వార్డు గోకులం వీధిలో 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మిస్తున్న రెండు మురుగునీటి కాలువలను పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును తనిఖీ చేశారు. పనుల్లో నాణ్యత ఉండాలని, వేగంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీడీ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కురుగొండ్ల



**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ ఆఫీస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామ కృష్ణ. ఇటీవల మండల పరిషత్ కార్యాలయంపై పలు పిర్యాదులు అందడంతో వెంకటగిరి ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేపట్టారు. సోమవారం గ్రీవిన్స్ సందర్భంగా అధికారుల గైర్హాజరుపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసారు.గ్రీవెన్స్ కు రాని ప్రతిఒక్కరికీ నోటీసులు ఇవ్వాలని ఇంచార్జ్ ఎంపిడిఓకు ఎమ్మెల్యే ఆదేశాలు జారి చేసారు. ఎంపీడీఓ కార్యాలయంపై ఎమ్మెల్యే కురుగొండ్ల హాట్ కామెంట్స్ చేసారు.గ్రీవెన్స్ ఎలా నిర్వహిస్తున్నారో తెలుసుకునేందుకు నేను వచ్చాను అన్నారు.ప్రభుత్వ కార్యాలయాలకు వస్తే ఎవరు ఉండరు, పనులు కావు అని ప్రజలకు నమ్మకం పోయింది.కచ్చితంగా దీనిపై యాక్షన్ తీసుకొంటాము అని అన్నారు.గ్రీవెన్స్ కు అధికారులు అందరూ వచ్చేలా చేస్తాము అని అధికారులు హామీ ఇచ్చారు.

## అందుబాటులోని ఖాళీ సీట్లు పొందండి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జిల్లాలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పలు తరగతులకు సంబంధించి అందుబాటులో ఉన్న ఖాళీ సీట్లను అర్హులైన విద్యార్థులు ప్రవేశాలు పొందాలని అంబేద్కర్ గురుకులాల జిల్లా సమన్వయాధికారి పద్మజ తెలిపారు. చిల్లకూరు పాఠశాలలో 5వ తరగతిలో బాలురుకు 4 సీట్లు, నాయుడు పేటలో బాలురుకు 79 సీట్లు ఉన్నాయని, అలాగే చిల్లకూ రులో బాలురకు ఇంటర్ ఎంపీసీలో 13, బైపీసీలో 16, నాయుడు పేటలో బాలురుకు ఎంపీసీలో 16, బైపీసీలో 26, వాకాడులో బాలు రుకు ఎంఈసీలో 25, సీఈసీలో 3, పుత్తూరులో బాలికలకు సీఈసీలో 20సీట్లు ఖాళీలు ఉన్నాయని తెలియజేశారు. విద్యార్థులు, తల్లిదం డ్రులు ఈవిషయాన్ని గమనించి ఈనెల 6వ తేదీ సాయంత్రంలోపు ఆయా పాఠశాలలోని ప్రిన్సిపాల్స్ నేరుగా కలిసి ప్రవేశాలు పొందాలన్నారు.

## కూటమి ప్రభుత్వానికి గంటావూరు కాలనీవాసుల హర్షం

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు మున్సిపల్ పరిధిలోని గంటావూరు కాలనీ వాసులు సోమవారం హర్షం వ్యక్తం చేసి స్థానిక ఎమ్మెల్యే అమరనాథ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. కాలనీ ఏర్పడి చాలా కాలం అయినప్పటికీ ఇప్పటిదాకా కాలనీలో చౌక దుకాణం లేకపోవడంతో కాలనీ వాసులు పట్టణంలోని పలు చోట్లకు వెళ్లి నిత్యావసర సరుకులు తెచ్చుకొనేవారు. అయితే కాలనీ వాసులు పడుతున్న ఇబ్బందిని గుర్తించిన స్థానిక శాసన సభ్యులు అమరనాథ రెడ్డి స్థానికంగా షాపును ఏర్పాటు చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. దీంతో తహసీల్దార్ ఇన్బనాథన్ ప్రత్యేక చొరవ తీసుకొని పట్టణంలోని చౌక దుకాణాలను ఏరియాల వారిగా విభజించి గంటావూరు కాలనీలో ఓ షాపు ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకున్నారు. దీంతో ఈనెల స్థానిక బీసీ కాలనీలో చౌక దుకాణం ఏర్పాటు కాగా కాలనీవాసులు నిత్యవసరాలను పొందుతున్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి గంటల తరబడి పట్టణంలోని చౌక దుకాణాల వద్ద నిరీక్షిస్తూ ఇబ్బందులుపడ్డ తమకు షాపును అందుబాటులోకి తేవడం చాలా ఆనందదాయకమని పలువురు కార్డుదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యేతో పాటు తహసీల్దార్ కు వారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంట ఊరు నాయకులు బావ జాన్ సురేష్ వెంకటేష్ పరమేష్ తదితరులు పాల్గొ న్నారు.



## అప్కాస్ ను రద్దు చేసి కార్మికుల కడుపు కొట్టద్దు

**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఔట్ సోర్సింగ్ కార్మికుల కోసం ప్రవేశపెట్టిన లిఆంధ్రప్రదేశ్ ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ (అప్కాస్ )లి ను రద్దు చేయాలనీ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు యోచిస్తున్నాడని, ఆ ఆలోచన విరమించుకోవాలని లివై ఎస్ ఆర్ టి యు సి జోనల్ ఇంచార్జి నారపరెడ్డి రాజారెడ్డిలి అన్నారు. సోమవారం తిరుపతి లో సప్తగిరి నగర్ లో వై ఎస్ ఆర్ టి యు సి నగర ముఖ్యల సమావేశం నగర అధ్యక్షులు ఎస్. రాజాలి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశం లో ముఖ్య అతిథి గా పాల్గొన్న నార పరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ గతంలో చంద్రబాబు అధికారంలో ఉన్నపుడు ప్రయివేట్ ఏజెన్సీల ద్వారా వివిధ రంగాలల్లో ఔట్ సోర్సింగ్ కార్మికులు పెట్టి వారికీ ఇచ్చే వేతనంలో మధ్య వర్థులు కమిషన్ తీసుకొనే వారని దాని వలన కష్ట పడే కార్మికులకు అన్యాయం జరిగేదని దానిని ప్రతి పక్షంలో ఉన్నపుడు చేసిన పాదయాత్ర సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి దృష్టిలో కి కార్మికులు తీసుకోని వస్తే, అధికారం లోనికి వచ్చిన వెంటనే జగన్ మోహన్ రెడ్డి ఏజెన్సీ వ్యవస్థ ను రద్దు చేసి అప్కాస్ ను తీసుకోని వచ్చి కార్మికులు తన కష్టపడిన జీతం నుండి కమిషన్ ఇచ్చేది రద్దు




కాబడి పూర్తి జీతం వస్తే సంతోషం వ్యక్తం చేసారని అన్నారు. మరలా చంద్రబాబు అధికారం లోనికి వచ్చిన వెంటనే అప్కాస్ ను రద్దు చేస్తామని ప్రకటించడం కార్మికులకమోసం చేయడమేనని అన్నారు. వైయస్సార్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి ఈ తిరుమలరెడ్డి మాట్లాడుతూ టీటీడీ లో పనిచేసే ఔట్ సోర్సింగ్ కార్మికుల నందరిని లక్ష్మి శ్రీనివాస కార్పొరేషన్ లో చేర్చాలని వారికీ జీతం 18 వేలు పెంచాలని అన్నారు. ఆప్కాస్ ను రద్దు చేస్తే లక్షలాది కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పునరాలోచన చేసి ఆప్కాస్ ను యధావిధిగా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమం జిల్లా కార్యదర్శి షేక్ మహమ్మద్ రఫీ, ఏ. యుగంధర్, గురుసాయి, నితిన్, జగదీష్, చక్రి, దయసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి పవిత్రోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ





**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలకు సోమవారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణం జరిగింది. ముందుగా సాయంత్రం సేనాధిపతివారిని ఆలయ మాడవీధుల గుండా ఊరేగింపుగా వసంతమండపానికి వేంచేపు చేశారు. అనంతరం మృత్సంగ్రహణం, ఆస్థానం నిర్వహించారు. ఆ తరువాత ఆలయంలోని పవిత్ర మండపంలో అంకురార్పణ వైదిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో ఆగస్టు 5 నుంచి 7 వరకు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. అంకురార్పణ కారణంగా సోమవారం సాయంత్రం సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్లగానీ తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. పవిత్రోత్సవాలు తిరుమలలో 15-16 శతాబ్దాల వరకు జరిగినట్టు ఆధారాలున్నాయి. 1962వ సంవత్సరం నుంచి దేవస్థానం ఈ ఉత్సవాలను పునరుద్ధరించింది.

# నాబార్డ్ నిధులపై పార్లమెంటులో వివరాలు కోరిన ఎంపీ



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** రాష్ట్రాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం నాబార్డ్ ద్వారా కేటాయించిన నిధుల వివరాలపై తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నిధుల కేటాయింపులో ఏటేటా తగ్గుదల ఉందా, ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఆంధ్రప్రదేశ్‌కు నాబార్డ్ సహాయం ఎంత మేరకు ఉంది. రాష్ట్రం నుంచి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల సంఖ్య ఎంత, వాటి విషయంలో కేంద్రం తీసుకున్న చర్యలు ఏమిటి, నాబార్డ్ మద్దతుతో రైతులకు రుణాల అందుబాటులో మార్పులు వచ్చాయా, అసంఘటిత రుణాలపై ఆధారపడటం తగ్గిందా, నిధుల సమాన పంపిణీకి తీసుకున్న చర్యలేంటి, రైతు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతానికి కేంద్రం చేపట్టిన కొత్త కార్యక్రమాలేమైనా ఉన్నాయా అనే అంశాలపై ఎంపీ గురుమూర్తి కేంద్రాన్ని వివరణ కోరారు. ఈ ప్రశ్నకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సభలో సమాధానం ఇచ్చారు. గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి ద్వారా 2022-23 నుండి 2024-25 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,041 కోట్లు మంజూరు చేసి రూ.4,700 కోట్లు విడుదల చేశామని తెలిపారు. ఇదే సమయంలో ఇతర నిధుల రూపేణా రూ.2,431 కోట్లు మంజూరు చేసి రూ.285 కోట్లు విడుదల చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నాబార్డు వద్ద ఎలాంటి ప్రతిపాదనలు పెండింగ్‌లో లేవని తెలిపారు. నాబార్డు మౌలిక సదుపాయాల ద్వారా రైతులకు రుణాలు లభ్యత మెరుగుపడి అసంఘటిత రుణాలపై ఆధారపడటం తగ్గించిందని తెలిపారు. ఎన్‌ఏఎఫ్ఐఎస్ 2021-22 సర్వే ప్రకారం వ్యవసాయ ఆదారిత కుటుంబాల్లో సంస్థాగత రుణం పొందుతున్న వారి శాతం 60% (2016-17) నుండి 75% (2021-22) నికి పెరిగిందని అని తెలియజేశారు. గ్రామీణ జనాభా, మౌలిక వసతులు వంటి వాటి ఆధారంగా నిధులు సమానంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాల ప్రతిపాదనలను నాబార్డు సమయానికి పరిశీలించి నిధులు విడుదల చేస్తోందన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్‌పిఓ)ల గురించి వివరిస్తూ ఇప్పటివరకు 6,215 ఎఫ్‌పిఓలకు నాబార్డ్ ద్వారా ప్రోత్సాహకాలు అందించినట్లు తెలిపారు. మార్కెట్ లింకేజెస్, శిక్షణ, ఫైనాన్షియల్ లిటరసీ తదితర రంగాల్లో సహాయన్ని అందించినట్లు పేర్కొన్నారు.

# హస్తకళల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తా : డాక్టర్ పసుపులేటి

**తిరుపతి క్రైం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో హస్త కళాకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు హస్త కళలను అభివృద్ధి చేసేందుకు తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ చెప్పారు. సోమవారం అంగళ్లు వద్ద ఎర్రకోట హస్తకళ వస్తువుల ఉత్పత్తిదారులతో డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రామదాసు చౌదరి, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం రాయల్‌లతో కలిసి టేర్రకోట హస్తకళ వస్తువులను పరిశీలించారు. డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై స్థలాన్ని హస్తకళాకారుల కేటాయించేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. స్థలాన్ని కేటాయించి అక్కడ రూములు నిర్మించి హస్తకళాకారులకు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా దృష్టి సారిస్తామన్నారు. స్థానిక తాసిల్దార్ ఎండిఓ సంబంధిత అధికారులు వెంటనే స్థల పరిశీలన చేయాలని, కావలసిన నిధుల ప్రతిపాదనలను పంపాలని ఆదేశించారు. అంతకుముందు తట్టివారి పల్లి బైపాస్ వెంగమాంబ సర్కిల్ వద్ద జనసేన పార్టీ నాయకులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దారం అనిత దారం హరిప్రసాద్ పుప్పాల శంకర్ దాకరాజు భరణి అశ్వత్ వెంకటేష్ అరవింద్ జనసేన పార్టీ కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.



# నేడు పాలిటెక్నిక్ డిప్లొమోకు స్పాట్ అడ్మిషన్లు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

జిల్లాలోని అన్ని పాలిటెక్నిక్ కళాశాలలో పలు డిప్లొమో కోర్సులలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం మంగళవారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నారు. పాలిసెట్-2025 ద్వారా భర్తీ చేసి మిగిలిన సీట్లకు అభ్యర్థులు ప్రవేశాలు పొందేందుకు అవకాశం కల్పించారు. ఆయా గ్రూప్లలో ఖాళీగా ఉన్న సీట్ల సంఖ్యను బట్టి ఇప్పటికే స్పాట్ అడ్మిషన్ల కోసం ధరఖాస్తు చేసుకున్న, ఇప్పటికీ దరఖాస్తు చేసుకోని వారు సైతం ఒరిజినల్ ధృవపత్రాలతో నేరుగా ఆయ కళాశాలలో జరిగే స్పాట్ అడ్మిషన్లకు హాజరు కావచ్చని అధికారులు తెలిపారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# పీజీఆర్ఎస్ కార్యక్రమానికి వచ్చిన విన్నతులపై నిర్లక్ష్యం వద్దు

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అంన వినుతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.ఆర్.యస్ కార్యక్రమంలో పాల్గొని వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన అర్జీలను కలెక్టర్ సుమిత్ కుమార్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ నరేంద్రపాడెల్‌లు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మోహన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటి కలెక్టర్లు విజయలక్ష్మి, ప్రసన్న కుమారిలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితులో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా వేగంగా పరిష్కరించినప్పుడే అధికారులపై విశ్వాసం కలుగుతుందన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, ట్రైనీ కలెక్టర్, డిఆర్ఓ, ఆర్‌డిఓ, డిప్యూటీ కలెక్టర్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

## నేడు సుబ్రమణ్య స్వామి ఆలయం సంబంధించి తల నీలాలు వేలం పాట

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ఆడి కృత్తిక భక్తులు సమర్పించే తలనీలాలు సంబంధించి మంగళ హృదయం 10:30 గంటలకు దేవాదాయశాఖ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించడం జరుగుతుందని ఈ వేలంపాటలో పాల్గొనేవారు 20000 రూపాయలు డిపాజిట్ వేలంపాటలో పాల్గొనాలని కార్యనిర్వక అధికారి కృష్ణ నాయక్ తెలిపారు.

## రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాలను అందజేయాలి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ రెడ్డికి వినతి పత్రం అందజేసి శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాలు పంపిణీ చేయాలని కోరారు. రైతులకు సబ్సిడీపై స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టలు, డ్రోన్లు, రోటవేటర్లును, విత్తనాలు రైతులకు అందజేసి వారిపై ఆర్థిక భారం నుంచి కాపాడాలని కోరారు. రైతులపై అధిక భారం పడకుండా చూడాలని, రైతులకు ఆధునిక యాంత్రికరణపై అవగాహన కల్పించాలని కోరారు. దేశానికి వెన్నెముక అయినటువంటి రైతన్న నేడు వ్యవసాయం చేయాలంటే ఆర్థిక ఇబ్బందులతో మరియు పంట నష్టాలతో సతమతమవుతున్న వేళ ప్రభుత్వాలు వారిని ఆదుకోవాలని అదే విధంగా రైతులకు యాంత్రికరణ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి వారిని చైతన్యపరిచి నష్ట నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి,ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**కుప్పం,మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణం, తంబిగాని పల్లిలో ఆర్టీసీ డ్రైవర్ బాలరాముడు అనారోగ్యంతో మరణించినట్టు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి.ఎస్ మునిరత్నం మృతుడి ఇంటి వద్దకు చేరుకుని వారి పార్థివ దేహానికి నివాళులర్పించి, సంతాపం తెలియజేశారు.బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పిస్తూ వారికి అండగా ఉంటామన్నారు. అనంతరం కుప్పం డిపో అసిస్టెంట్ మేనేజరు ద్వారా మృతుడి దహన ఖర్చులకు గాను సంస్థ నుండి 25 వేళ రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుప్పం మున్సిపల్ చైర్మన్ సెల్వ రాజ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, మునిసిపల్ టిడిపి జనరల్ సెక్రెటరీ ఆర్ముగం, స్థానిక టిడిపి నాయకులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిశ్రమలు రాకుంటే భూములు వెనక్కి తీసుకోవాలి

**గూడూరు, మేజర్‌న్యూస్ :** పరిశ్రమల ఏర్పాటు పేరు వేలాది ఎకరాలు పేదల నుంచి తీసుకుని ఆర్థిక సంస్థలకు టోపీ పెడుతున్న పారిశ్రామివేత్తలపై చర్యలు తీసుకోవడమే కాకుండా భూములు వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం లో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాను కలిసి వినతి పత్రం సమర్పించారు. నియోజకవర్గ పరిధిలోని తీర ప్రాంత మండలాల్లో పారిశ్రామివేత్తల ముసుగులో పేదల భూములతో వేల కోట్ల ఆర్థిక అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. చిల్లకూరు మండలంల అంకులపాటూరు వద్ద దాదాపు 8 వందల ఎకరాలు తీసుకుని ఎస్‌బిక్యూ ఉక్కు పరిశ్రమ పెట్టి దాదాపసు ఆరు వేల కోట్ల రూపాయలు ఆర్థిక సంస్థల(బ్యాంకులు)కు కుచ్చు టోపీ పెట్టి నామమాత్ర ధరకు వేలం వేసి మరో సంస్థకు అప్పగిస్తే అదీ అతీగతీ లేకుండా ఉందని ఆరోపించారు. చింతవరం వద్ద మాస్ ఎస్ఇజెడ్‌కు 750 ఎకరాలు భూములు నామ మాత్రపు ధరకు కేటాయిస్తే మూణ్ణాళ్లు పరిశ్రమ పెట్టి తర్వాత లాకౌట్ చేశారని ఇప్పటికీ పరిశ్రమ ఊసే లేదని విమర్శించారు. పేదల నుంచి లక్ష రూపాయలకు తీసుకుని పట్టాభూములు విక్రయించినట్లుఆ సంస్థ యాజమాన్యానికి పట్టాదార్ పాస్ పుస్తకాలు కూడ జారీ చేయడం ఏమిటని ప్రశ్నించారు. తీరప్రాంత గ్రామాల్లో నవయుగ సంస్థకు 10వేల ఎకరాలు కేటాయించి పది సంవత్సరాలు అవుతున్నా ఇప్టపికి ఇటుక పెట్ట లేదని తెలిపారు. గత ప్రభ/త్వం ఆ భూములను వెనక్కు తీసుకుంటే ప్రస్తుతం ఆ సంస్థకే కేటాయించే పనుల్లో ఉన్నారన్నారు. పరిశ్రమల పేరుతో పేదల నుంచి వేలాది ఎకరాలు తీసుకోవడం మినహా వారికి ఉపాధి కల్పించడంలో విఫలం అయ్యారని ఆరోపించారు. స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఏర్పాటు చేసిన పరిశ్రమలు యజమానులు వేల ఎకరాలు భూములు ప్రభుత్వ నుండి భూములు తీసుకుని ప్రస్తుతం మూతపడి శిథిలావస్థ లో ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంటా శ్రీనివాసులురెడ్డి రెడ్డి అన్నారు. పేదలకు పంచాల్సిన ప్రభుత్వ భూములు బడా బాబులకు అప్పగించి కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని దోచుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా పరిశ్రమలు కోసం తీసుకున్న భూములు లో సిలికా వ్యాపారం చేయాలని ప్రభుత్వఅనుమతులకోసం ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దీనిని కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందని నిరుపయోగంగా ఉన్న భూములు ఆయా ప్రాంతాల్లో రైతులకు పంచాలని కాంగ్రెస్ పార్టీ నేతలు సూచించారు. ఈ కార్యక్రమంలో రావూరి బ్రహ్మయ్య ,గుంటమడుగు సుబ్బారామరాజు, చిలుకూరి వేమయ్య ,బూచి శ్రీహరి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతి సంస్థ ద్వారా రైతులకు ఉచితంగా పండ్ల మొక్కల పంపిణీ

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** వ్యవసాయ అడవుల పెంపకంలో భాగంగా మండల పరిధిలో పండ్ల తోటల పెంపకంపై ఆసక్తి కలిగిన రైతులకు సోమవారం కర్ణాటక రాష్ట్రం ములభాగల్ కు చెందిన ప్రకృతి అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉచితంగా పండ్ల తోటల మొక్కలను పంపిణీ చేశారు. మండలంలోని వరదేపల్లి వద్ద ఇరుకులమ్మ దేవాలయ ప్రాంగణంలో హార్టికల్చర్ రైతులకు ప్రకృతి సంస్థ అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి నారాయణప్ప మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో సేవలను అందిస్తున్న ప్రకృతి అనే స్వచ్ఛంద సంస్థ ఇన్ఫోసిస్, సే ట్రీస్ సంస్థల సౌజన్యంతో పర్యావరణ పరిరక్షణతో పాటు రైతులకు ఫలసాయాన్ని అందించాలన్న ఉద్దేశంతో పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. శాంతిపురం మండల పరిధిలో సుమారు 500 ఎకరాలకు మామిడి, సపోటా వంటి పండ్ల మొక్కలతో పాటు, కలప ఆధారిత ఎర్రచందనం, బండి వేప, పెద్ద పనస, మహాగని వంటి మొక్కలను రైతులకు అందజేస్తున్నమన్నారు. రైతులు తమ అందించే మొక్కలను మూడు సంవత్సరాల పాటు పెంచి పోషించేలా ప్రకృతి సంస్థ సిబ్బంది పర్యవేక్షణ కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కుప్పం ఉద్యానవన శాఖ ఏడి పల్లవి మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ పర్యావరణహితానికి అందించే మొక్కలను రైతులు సంరక్షించాలని, అందులో అంతర పంటగా రైతులు సాగు చేసే పంటలకు ప్రభుత్వం ద్వారా డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్ షీట్, ఇతర పంట సబ్సిడీలను ప్రభుత్వం ద్వారా అందించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం రైతులకు మొక్కల పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నారాయణప్ప, సే ట్రీస్ సంస్థ ప్రతినిధి రష్మీ, మండల ఉద్యానవన శాఖ అధికారి వింధ్య, ప్రకృతి సంస్థ మండల ప్రతినిధి మురళీమోహన్, సిబ్బంది రామమూర్తి, విజయేంద్ర ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి పరిధిలో ఉన్న తెరణి దళితవాడలో నివాసముంటున్న పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఎమ్మార్వో కార్యాలయం దగ్గర సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిజమైన లబ్ధిదారులకు ఇంటి స్థలాల కేటాయించాలి. నగిరి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య డిమాండ్ నగరిలో సిపిఐ పట్టణ కార్యదర్శి వేలన్ , గ్రామ కమిటీ నాయకులు తంగరాజ్ అధ్యక్షతన ఏం ఆర్ ఓ కార్యాలయం దగ్గర ఇంటి స్థలానికి సంబంధించి ధర్నా నిర్వహించడ జరిగింది. ఈ సందర్భంగా కోదండయ్య మాట్లాడుతూ నగిరి మండల పరిధిలోనీ తెరని దళిత వాడలో నివసించు నిరుపేదలకు ఇంటి స్థలాల కేటాయించాలని సిపిఐ ఆధ్వర్యంలో వ్యక్తిగత అర్జీలను రెవెన్యూ అధికారులకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ భూములు పూర్తిగా సర్వే చేసి భూములు ఉన్నచోట ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రూరల్ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, పట్టణ నాయకులు ముత్తు, యేసయ్య, మహేంద్ర, ,గ్రామ కమిటీ నాయకులు రవి, కన్నన్, లోకేష్, ఉదయ్, శివ, ప్రేమ రాజు, మహిళా నాయకురాళ్లు శ్యామల, కోమల, తిరుమల సరో, ఏఐటియుసి నాయకులు , ప్రజలు పాల్గొన్నారు.

## పెద్దపంజాణి రెవెన్యూ ఇన్స్పెక్టర్‌ను సస్పెండ్ చేయాలి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ఎరుకుల సామాజిక వర్గానికి చెందిన మంగమ్మ పొలానికి సంబంధించిన రికార్డులు తారుమారు చేసినట్లు ఆరోపణలు ఉన్న పెద్దపంజాణి మండల ఆర్ ఐ ని సస్పెండ్ చేయాలని మండల మాల మహానాడు నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని రాజుపల్లి గ్రామంలో నివసిస్తున్న మంగమ్మకు సుమారు గత 40 సంవత్సరాల నుంచి కరసనపల్లి రెవిన్యూ గ్రామ దాఖలా సర్వే నెంబరు 409/3లో ఒక ఎకరా తొమ్మిది సెంట్లు భూమి అనుభవంలో ఉంది. పెద్దపంజాణి ఆర్ ఐ మరియు కరసనపల్లి విఆర్ఓ ఎలాంటి ముందస్తు సమాచారం, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా భూమి వద్దకు వెళ్లి పై భూమి బీసీ కులముకు చెందిన రవి, నరేంద్ర అనే వ్యక్తులదని వారికి సర్వే చేసి ఇవ్వమని ఈడీ లెటర్ పెట్టారని బాధితురాలని భయభ్రాంతులకు గురిచేసి వారం సమయం ఇస్తున్నామని హెచ్చరించిన ఘటనలో సోమవారం తాహసిల్దార్ కార్యాలయం ఎదుట మండల మాల మహానాడు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎరుకుల సామాజిక వర్గానికి చెందిన మంగమ్మ పొలానికి సంబంధించిన రికార్డులు తారుమారు చేసిన మండల ఆర్ ఐ ని సస్పెండ్ చేయాలని ఈ సందర్భంగా దళిత నాయకులు డిమాండ్ చేశారు. మంగమ్మకు తగిన న్యాయం చేయాలని ఈ సందర్భంగా తహసీల్దారును కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు యమలా సుదర్శన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండ మనోహర్, యమలా చంద్రయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ ఆర్అశోక్, జిల్లా ప్రచార కార్యదర్శి తిప్పయ్య, మండల అధ్యక్షుడు మంజునాథ్, మండల యువత అధ్యక్షుడు వెంకటేష్ , యువత ప్రధాన కార్యదర్శి గార్గేయ, చంద్రన్న, శివన్న ,నాగరాజ, గంగులప్ప, రెడ్డప్ప , కేశవ ,గంగాధర రాజుపల్లి శివన్న, పలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



## మాతమ్మ గుడి స్థలం ఆక్రమణ పై ఆర్డిఓను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయుకులు

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్ళూరుపేట పట్టణ ప్రాంతం సూళ్లూరు అరుందతి వాడ లో ఉన్న మాతమ్మ గుడి స్థలం ఆక్రమణ పై సోమవారం సూళ్లూరుపేట కాంగ్రెస్ పార్టీ నాయుకులు మావు డూరు వెంకటయ్య,బాల గురవం బాబు ఆధ్వర్యంలో సూళ్లూరుపేట ఆర్డీ ఒకి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1974 సం "లో సూళ్లూరు అరుందతి వాడుకు చెందిన 44 కుటుంబాలకు " నివాస స్థలాలు ఇచ్చారని ఇందులో మాతమ్మ గుడికి కూడ కొంత స్థలాన్ని మంజూరు చేయడం జరిగిందని ఆస్థలాన్ని సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి గుడి స్థలాన్ని కొంత ఆక్రమించి ఉన్నారని. ఈ విషయంపై పలు మార్లు రెవిన్యూ అధికారులకు పిర్యాదు చేసిన అటు వైపు కన్నెత్తి చూడ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సూళ్లూరుపేట ఆర్డీఓ. కార్యాలయం ధనవంతులకు మాత్రం ఉపయోగ పడుతుందని దళితులకు మాత్రం ఎన్ని సార్లు ఆపీసుల చుట్టూ తిరిగిన న్యాయం మాత్రం జరగడం, లేదని అన్నారు. ఈ విషయం లో మాకు న్యాయం జరుగక పోతే ఆర్డీఓ. ఆఫీసు ముందు దర్నా చేపట్టెందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాస్కర్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే కోనేటి

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** నారాయణవరం మండల కేంద్రంలోని తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ ఆలయమైన భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆదివారం సాయంత్రం 6 గంటలకు పాల్గొన్నారు. టిటిడి అధికారులు ఎమ్మెల్యేకు వీర ఖడ్గంతో ఎదురేగి ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవారి దర్శనం కల్పించి ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఆలయ అధికారి నాగరాజు, మాజీ ఎంపీపీలు ఏపీ భక్తవత్సలం, పి గోవిందస్వామి, మాజీ నారాయణనం సర్పంచ్ కెఎస్.రవి, భీముని చెరువు మాజీ సర్పంచ్ కె.సుధా బాబు డిసిసిబి మాజీ డైరెక్టర్ పి ఓరప్ప స్థానిక నాయకులు గోవింద్ శెట్టి ముత్తు కుట్టి బాలయ్య దేవరాజులు ఆయన అభిమానులు మోహన్ మనోహర్ స్వామి ఢిల్లీ,కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నిషిద రాజు స్వగృహానికి వైద్య ఆరోగ్య మంత్రి, ఎమ్మెల్యే రాక

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** బిజెపి మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు, నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఎం.నిషిద రాజు స్వగృహానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే థామస్ ఈరోజు ఉదయం ప్రత్యేక పర్యటనలో విచ్చేశారు. నిషిద రాజు వారిని ఆతిథ్య పూర్వకంగా స్వాగతించి దుస్సాలవుతో సత్కరించారు. అనంతరం మంత్రి, ఎమ్మెల్యే అల్పాహారం స్వీకరించారు. కార్యక్రమంలో భాగంగా నగరి నియోజకవర్గంలో వైద్యఆరోగ్య శాఖకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, తిరుపతి జిల్లా అధ్యక్షులు చామంతి శ్రీనివాస్, సీనియర్ నాయకుడు చిట్టిబాబు, నగరి నియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.




## కూటమి పరిపాలనలో మండలాభివృద్ధి

**ఏర్పేడు మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో సోమవారం ఏర్పేడు మండలం రాజులపాలెం, జంగాలపల్లి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం ఒక సంవత్సరం కాలంలో చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు గురించి గ్రామ ప్రజలకు వివరించారు. రాష్ట్ర అభివృద్ధి ఒక్క చంద్రబాబు నాయుడుకే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, రెడ్డివారి గురువారెడ్డి, పేరం ధనంజయులునాయుడు, పున్నారావు, శివశంకర్ రెడ్డి, సూరినాయుడు, చంద్రారెడ్డి, రవి నాయుడు, మునెయ్య, బాలాజి, నాగేశ్వరరావు, సుధాకర్ రెడ్డి, చంద్రశేఖర్ నాయుడు, జగదీష్, చంద్రారెడ్డి, బాలయ్యనాయుడు, రత్నంనాయుడు, రాఘవులు, రాఘవలునాయుడు, నరసింహులు, ప్రతాప్ కృష్ణయ్య, క్రిష్ణవేణి, హంస, అశ్వదామా, రాజగోపాల్, బాలకృష్ణ, రచటి సుబ్రహ్మణ్యం, సుబ్బు యాదవ్, జయప్రకాశ్ నారాయణ, మునయ్య, రాజగోపాల్, రమేష్, దొరస్వామి, మనోహర్‌నాయుడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రాజులపాలెం జంగాలపల్లి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## శేష వాహనంపై ఊరేగిన ద్రౌపదీ దేవి

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు పట్టణంలోని ద్రౌపదీ దేవి సమేత ధర్మరాజు స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారు శేష వాహనంపై భక్తుల కోలాహల మధ్య ఊరేగారు. ఉదయం హరిజన సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు, సాయంత్రం హిడింభాసుదర బకాసుర వధ కార్యక్రమం వైభవంగా జరిగింది. రాత్రి 9 గంటలకు శేష వాహనంపై తిరుమాడ వీధుల్లో అమ్మవారి విహారం భక్తులను ఆకట్టుకుంది. ఉభయ దారులుగా లేట్ విశ్వనాథపల్లి కుమారులు వ్యవహరించారు. పట్టణ ప్రజలు, ఆలయ నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనం పొందారు.





## సామాజిక ఔన్నత్యాన్ని పెంచడమే భాష్యోత్సవ లక్ష్యం

### అక్షర పురుషోత్తమ మండపంలో అతిథులు శోభయాత్ర

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సామాజనిక ఔన్నత్యాన్ని పెంచడమే బాష్యోత్సవ జాతీయ సదుస్సు లక్ష్యమని వక్తలు పేర్కొన్నారు. జాతీయ సంస్కృత వర్సిటీలో ఏర్పాటు చేసిన అక్షర పురుషోత్తమ మండపం నుంచి జాతీయ సదస్సు ప్రాంగణం వరకు అతిథులు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం వర్సిటీలో మూడు రోజుల పాటు కొనసాగనున్న బాష్యోత్సవ సదుస్సు రెండవ రోజు చెలికాలని అన్నారావు మందిరంలో ముఖ్యఅతిథుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆన్లైన్ ద్వారా కంచి కామకోటి పీఠాధిపతులు శంకర విజయేంద్ర సరస్వతి స్వామి పాల్గొన్ని ప్రస్థాన త్రయ బాష్యంపై మాట్లాడారు. ఢిల్లీకి చెందిన స్వామి నారాయణ సంప్రదాయ అక్షరధామ్ అధ్యక్షులు సాధు భద్రేశ దాస్ స్వామి, యూజీసీ వైఎస్ ఛైర్మన్ ప్రొఫెసర్ దీపక్ కుమార్ శ్రీవాత్సవ్, వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, ఢిల్లీ లాల్ బహుదూర్ శాస్త్రి సంస్కృత వర్సిటీ వీసీ మురళి మనోహర్ పాఠక్ సదస్సు నుద్దేశించి మాట్లాడారు. వారు సంస్కృతం భాషతో పాటు ఇతర భాషలలోని ప్రస్థాన త్రయం గొప్పతనాన్ని వివరించారు. మానవుడు సమాజంలో ఎలా నడుచు కోవాలి, సమాజంలో మానవుని జీవన విధానంపై చర్చించారు. ఈ సదస్సులో ఎస్వీ వేదిక్ వర్సిటీ వీసీ రాణిసదాశివమూర్తి, గుజరాత్లోని సోమనాథ్ సంస్కృత వర్సిటీ వీసీ సుఖాంత్ కుమార్ సేనాపతి, ప్రొఫెసర్ సచ్చిదానంద మిశ్రా. మాజీ వీసీ హరేకృష్ణ శథపతి, ఉత్కల పీఠం డైరెక్టర్ డాక్టర్ జ్ఞానరంజన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## పీజీసెట్ అడ్మిషన్లకు కౌన్సిలింగ్ నిర్వహించాలి

### విద్యార్థి సంఘాలు విజ్ఞప్తి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏపీ పీజీ కోర్సులకు సంబంధించి అడ్మిషన్ ప్రక్రియకు కౌన్సిలింగ్ నిర్వహించాలని ఎస్వీయులోని ఏపీ పీజీసెట్ పరీక్షల నిర్వహణ కన్వీనర్ ఆచార్య పీసీ వెంకటేశ్వర్లకు సోమవారం ఏఐఎస్ఏ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి చిన్న, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర వర్సిటీల కో కన్వీనర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ పీజీ ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్ష ఫలితాలు విడుదలై దాదాపు నెల రోజులు గడుస్తున్నా నేటికీ అడ్మిషన్లకు కౌన్సిలింగ్ నిర్వహించకపోవడం ఏ మాత్రం సరి కాదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం చర్యల వల్ల యూనివర్సిటీలలో పిజి చదివే విద్యార్థులు లేక తరగతి గదులు ఖాళీగా దర్శనమిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన గ్రామీణ నిరుపేద విద్యార్థులు ఉన్నత విద్య చదవడం కోసం దాదాపుగా నాలుగు నెలలు పైగా నిరీక్షిస్తున్నారని వాపోయారు. రాష్ట్రంలో దాదాపు వేల మంది విద్యార్థులు ప్రవేశాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన అసాంఘిక నూతన విద్యా విధానాల వల్ల ఉన్నత విద్య పూర్తిగా నాశనమయిందని ఆక్రోషించారు. ఇప్పుడైనా వర్సిటీలకు స్వయం ప్రతిపత్తిని కల్పించి యూనివర్సిటీలే స్వయంగా అడ్మిషన్లు చేపట్టుకునే విధంగా విధానాలు రూపొందించాలని డిమాండ్ చేశారు. ఏపీపీజీసెట్ కన్వీనర్ పీసీ వెంకటేశ్వర్లు స్పందిస్తూ ప్రతి ఎంట్రన్స్ టెస్ట్‌కు రెండు రకాల కన్వీనర్లని ప్రభుత్వం నిర్ణయిస్తుందని, పరీక్షలు నిర్వహించడం ఫలితాలు విడుదల చేయడం వరకే నా పరిధి అని, అడ్మిషన్లకు సంబంధించి ఉన్నత విద్య మండలి మరొక కన్వీనర్ ని నియమిస్తుందని, మీ విజ్ఞప్తిని ఉన్నత విద్య మండలి చైర్మన్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.



## బాబు షూరిటీ -మోసం గ్యారెంటీ

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** వైసీపీ నిర్వహిస్తున్న బాబు షూరిటీ -మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు తిరుపతి జిల్లా పిచ్చాటూరు మండలంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సత్యవేడు వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ నూక తోటి రాజేష్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీలు ఇవ్వడం అధికారంలోకి వచ్చాక హామీలు మరిచి ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు అలవాటన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో కూటమి హామీలలో భాగంగా నవరత్నాలు కొనసాగిస్తామని దానితో పాటు సూపర్ సిక్స్‌ని అమలు చేస్తామని నమ్మపలికి కొన్ని పథకాలు లేకుండా చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వ పాలన ప్రజలకు మేలు చేయాలన్న తపన కన్నా ప్రత్యర్థులను భౌతికంగా, రాజకీయంగా లేకుండా చేయడం పైనే దృష్టిసాదిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కూటమి సర్కార్ రెడ్ బుక్ రాజ్యాంగంపై పనిచేస్తుందని 2029లో జగన్ ప్రభుత్వం వచ్చాక జగనన్న 2.0, వంద రెడ్ బుక్‌లకు సమాధానం ఇచ్చేలా పని చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బీరేంద్రరాజు, సీనియర్ నాయకులు భాస్కర్ నాయుడు, పార్టీ కన్వీనర్ చలపతి రాజు పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి అభిమానులు పాల్గొన్నారు.







## హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వృద్ధురాలకు పింఛను అందజేత

**కుప్పం, మేజర్‌న్యూస్:**

కుప్పం మండలం వెండుగంపల్లి పంచాయతీ గ్రామానికి చెందిన మునెమ్మ అనే వికలాంగురాలు అనారోగ్యంతో కుప్పం ఏరియా ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుంది. ఆమెను సోమవారం కుప్పం మండల కో క్లస్టర్ ఇంచార్జి వెడి, చంద్రశేఖర్, నారాయస్వామి తదితరులు వెళ్లి పరామర్శించి బరోసా కల్పించి ఆమెకు పింఛన్ డబ్బులు చేతికి అందించారు.

# దళిత రైతు చిన్న రెడ్డప్ప భూ సమస్యను పరిష్కరించాలి : యమల సుదర్శనం



**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** దళిత రైతు భూ సమస్యను రెవిన్యూ అధికారులు సత్వరమే పరిష్కరించాలని కోరుతూ మాల మహానాడు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు యమలా సుదర్శన్ ప్రసంగిస్తూ చౌడేపల్లి మండలం దిగువపల్లి పంచాయతీ అప్పినేపల్లికి చెందిన చిన్న రెడ్డప్పకు దిగువపల్లి రెవెన్యూ పైకి సర్వేనెంబర్ 322/5 నందు ఒక ఎకరా 36 సెంట్లు భూమి ని 1980లో బి కే టి పట్టాను ప్రభుత్వం మంజూరు చేసింది అన్నారు. ఆనాటి నుంచి భూమిని రైతు సాగు చేసుకుంటున్నాడని ఖాతా నెంబర్ 517తో పాసుపుస్తకం సైతం ఉందన్నారు. గత 25 సంవత్సరాల క్రితం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 70 మామిడి చెట్లు సైతం పెట్టుకుని పలసాయాన్ని విక్రయించుకుంటూ రైతు జీవిస్తున్నాడన్నారు. అయితే కొంతకాలంగా మామిడిలోనూ నష్టాలు చూసిన దళిత రైతు చిన్న రెడ్డప్ప పొట్ట కూటికోసం కర్ణాటక రాష్ట్రానికి కూలీకని వెళ్లారన్నారు. అయితే కొందరు భూస్వాములు రైతు పొలం పై కన్నేసి ఆక్రమణ చేసుకున్నారని తెలుసుకున్న రైతు పొలంలోకి వెళ్లేందుకు ప్రవేశించగా అడ్డుకుంటున్నారని అన్నారు. రైతు చిన్న రెడ్డప్ప వ్యవసాయ పొలాన్ని దురాక్రమణ చేసుకొని కులం పేరుతో దూషించిన కంచెం గంగప్ప కంచం గంగమల్లులపై చట్టపరమైన చర్యలు తీసుకొని భూ కబ్జా నుంచి రక్షించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు మాల మహానాడు ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు యమల, చంద్రయ్య ,గుండా మనోహర్ ,హరి ,సేకర ,చౌడేపల్లి మాల మహానాడు అధ్యక్షుడు కొత్తపల్లి మనీ, నియోజకవర్గ ఇన్చార్జ్ కృపామని ,ఉపాధ్యక్షులు రెడ్డి ,జనరల్ సెక్రెటరీ సురేష్, మనీ ,గుట్ట రెడ్డి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా మహాసభలు విజయవంతం..




**సూళ్లూరుపేట: రూరల్, మేజర్, న్యూస్** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తిరుపతి జిల్లా ద్వితీయ మహాసభలు సూళ్లూరుపేట పట్టణం లో ఆదివారం నుండి ప్రారంభమయ్యాయి. రెండవ రోజు సోమవారం ఉదయం ప్రతినిధుల మహాసభ సత్య సాయి కళ్యాణ మండపంలో అట్టహాసంగా ప్రారంబించారు మహాసభల ప్రారంభ సూచికగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పార్థసారథి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం ప్రతినిధుల మహాసభను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ ప్రారంభించారు. దేశంలో ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను గూర్చి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పీ హరినాథ్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఓట్లు సీట్లు లేవు అని నిరుత్సాహపడకుండా పార్టీ ఘనమైన చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని కార్యకర్తలు ప్రజల సమస్యల పరిష్కారంలో సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నేడు బిజెపి అవలంబిస్తున్న విధానాలను తిప్పి కొట్టేందుకు కమ్యూనిస్టు పార్టీ నిర్మాణాత్మకంగా బలోపేతం కావాలన్నారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాల పై ప్రతి కార్యకర్త అవగాహన చేసుకుని ప్రతి పౌరుడికి పథకాలు అందే విధంగా కమ్యూనిస్టు కార్యకర్త ముందు వుండి పోరాడాలని కోరారు. కమ్యూనిస్టులు చట్ట సభల్లో ఉంటేనే ప్రజలకు న్యాయం జరుగుతుంది అని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల లో పోటీ చేసి గెలిచేందుకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలి అని కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు మాట్లాడుతూ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో శాఖ నుండి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జయలక్ష్మి మాట్లాడుతూ ఎర్రజెండా నీడన చేరిన కార్యకర్తలు పరిపక్వ రాజకీయ నాయకులుగా తయారు అవుతున్నారని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా ఇప్పటికీ సామాన్యుడికి పౌష్టిక ఆహారం అందడం లేదన్నారు. మహిళల పై నిత్యం అత్యాచారాలు జరుగుతునన్నా పాలకులు పట్టించుకోవడం లేదు దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది అన్నారు.

## పరిశ్రమల ఏర్పాటుకు స్థలం రూట్ మ్యాప్ పరిశీలన

### జోనల్ మేనేజర్ సుబ్బారావు



**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం లో పరిశ్రమల నిర్మాణానికి స్థలాన్ని రూట్ మ్యాప్ ను ఆంధ్ర ప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చరల్ కార్పొరేషన్ జోనల్ మేనేజర్ సుబ్బారావు పరిశీలించారు సోమవారం.ఎస్ఆర్ పురం మండలం పరిశ్రమల నిర్మాణానికి సంబంధించిన ప్రదేశాన్ని రూట్ మ్యాప్ ను ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ జోనల్ మేనేజర్ సుబ్బారావు. ప్రతి రూటును క్షుణ్ణంగా పరిశీలించారు అలాగే చిత్తూరు తర్చూరు జాతీయ రహదారి లోసర్వీస్ రోడ్డు పరిశీలించారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ పురం తాసిల్దార్ లోకనాథ్ పిల్లై సర్వేర్ సురేష్ మాజీ మండల అధ్యక్షుడు భాస్కర్ నాయుడు బాలాజీ నాయుడు గొల్లపల్లి సుబ్రహ్మణ్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు శిశువుకు అమృతంతో సమానం




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** తల్లి జన్మనిచ్చిన బిడ్డకు మొదటగా ఇచ్చే ముర్రిపాలు శిశువుకు అమృతంతో సమానమని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్.డి.ఉమాదేవి తెలిపారు. తల్లిపాలు వారోత్సవాల సందర్భంగా సోమవారం నర్సింగాపురం రోడ్డులోని ఎస్వీ నగర్ అంగన్వాడి కేంద్రంలో స్వయం సహాయక సంఘ మహిళలకు బాలింతలకు తల్లిపాలు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై అప్పుడే పుట్టిన శిశువుకు తల్లిపాలు ఇవ్వడానికి ప్రాధాన్యతను తెలియజేశారు. శిశువుకు ఆరోగ్యమైన పెరుగుదలకు సక్రమమైన అభివృద్ధికి తల్లిపాలు సురక్షితం, పౌష్టికాహారం, ఎలాంటి తీవ్రమైన వ్యాధులు రాకుండా రక్షించే అమృతం అని తెలిపారు.శిశువుకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా రొమ్ము క్యాన్సర్, అండాస్య క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్ర ప్రాజెక్ట్ అసిస్టెంట్ డాక్టర్ ఎం ఇంద్రాణి, అంగన్వాడీ టీచర్ ప్రభ ఏఎన్ఎం ఇతర సిబ్బంది, స్వయం సహాయక సంఘ మహిళలు, బాలింతలు పాల్గొన్నారు.



## కాలం చెల్లిన ఫోన్లు మాకొద్దు

### -అంగన్వాడి కార్యకర్తలు

**పలమనేరు మేజర్ న్యూస్** పలమనేరు ఐ.సి.డి.ఎస్ ఆఫీస్ లో మూడు సంఘాలు, సీఐటీయూ, ఐ ఎఫ్ టి యు , ఏఐటీయూసీ, అనుబంధ అంగన్వాడి సంఘాల అంగన్వాడి వర్కర్లు, డిపార్ట్మెంట్ ఇచ్చినటువంటి మొబైల్స్ ను, సోమవారం ఐ.సి.డి.ఎస్ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్ చంద్ర రెడ్డికీ హ్యాండ్వర్ చేయడం జరిగింది. కాలం చెల్లిన ఫోన్లు మాకొద్దు అంటూ, ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని, కనీసవేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని మినీ సెంటర్ ను మెయిన్ గా చేస్తూ జీవో వెంటనే ఇవ్వాలని అంగన్వాడి సంఘాలను వెంటనే చర్చలకు ఇన్వైట్ చేయాలని ఏపీ ప్రగతి శీల అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు అనుబంధం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ఆర్ జ్యోతి మాట్లాడారు... సిఐటియు జిల్లా అధ్యక్షుడు అలాగే మూడు సంఘాలకు సంబంధించినటువంటి అంగన్వాడి వర్కర్లు మొబైల్స్ ఆఫీసులో ఇవ్వడం జరిగింది. సీఐటీయూ నుండి, పద్మ, అనసూయ, భారతి అంగన్వాడీ వర్కర్లు హాజరయ్యారు. అంగన్వాడి టీచర్లు మినీ టీచర్లు మొదటి వారు పాల్గొన్నారు.

# పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగిస్తే శ్రేష్టం



**పలమనేరు మేజర్ న్యూస్** పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రు బాలు తాగిస్తే శ్రేష్టంగా ఆరోగ్యకరంగా ఉంటుందని ఐ. సి. డి. ఎస్ సూపర్వైజర్ మాధవి లత సోమవారం ప్రకటనలో తెలిపారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాల్లో ఆనవాయితీగా యుద్ధ ప్రాతిపదికన ప్రజల అవగాహన కోసం నిర్వహిస్తున్న తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా సోమవారం పలమనేరు రూరల్ మండలం మొరం పంచాయితీ పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ మాధవి లత అక్కడికి హాజరైన గర్భవతులు బాలింతలను ఉద్దేశించి మాట్లాడుతూ.... ఈ తల్లి పాలు వారోత్సవాలు ఆగస్టు1వ తేదీ నుండి 7వ తేదీ వరకు వారం రోజులు పాటు జిల్లాలో ఉన్న అన్ని ఐ.సి.డి.యస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో ఈ వారోత్సవాలను నిర్వహిస్తామన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే పాలు తాగించడం వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ప్రారంభం నుండి 6 నెలల వరకు పాలు తాగించాలని అలా చేయడంతో బిడ్డ శారీరకంగా ఆరోగ్యకరంగా మేధస్సు తిరిగి జ్ఞానోదయం కలుగుతుందన్నారు. అదేవిధంగా బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వలన తల్లికి రొమ్ము క్యాన్సర్ రాకుండా కాపాడుకోవచ్చని అలాగే బిడ్డ బిడ్డకి ఎడమగా ఉంటుందని క్లుప్తంగా వివరించారు.దానివలన తల్లి శారీరకంగానూ మానసికంగానూ ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. అంతరం అక్కడకు హాజరైన వివిధ శాఖల సిబ్బంది గర్భవతులు బాలింతలు స్థానికులు కలిసి బ్యానర్లు పట్టుకొని నినాదాలు చేస్తూ పుర వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు.

కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి. అనూష,ఎమ్మెస్ కె .నవనీత, అంగన్వాడి టీచర్ రెడ్డమ్మ,రేవతి, నిర్మల,జ్యోతి అమ్మ,కాంతమ్మ, గర్భవతులు,బాలింతలు పాల్గొన్నారు.

## హెడెరా హాష్‌గ్రాఫ్ కోర్సుపై వర్క్ షాప్ ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ పీజీ కళాశాల కామర్స్ కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం, ఇంట్యూటివ్ డేటా సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో హెడెరా హాష్‌గ్రాఫ్ కోర్సుపై మూడు రోజులు వర్క్ షాప్ సోమవారం ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఈ కోర్సు భవిష్యత్ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన భద్రమైన సమర్థవంతమైన డీసెంట్రలైజ్డ్ అప్లికేషన్ల అవసరంపై వివరించారు. కామర్స్ కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగాధిపతి డా ఏ.మల్లీశ్వరి దేవి వెబ్ 3 బ్లాక్‌చెయిన్ భవిష్యత్ డిజిటల్ పర్యావరణాలను ఆకృతీకరించడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని తెలియజేశారు. అతిధి గా విచ్చేసిన గోవర్ధన్ రెడ్డి అరవింద్ వోరుగంటి, సునీల్ సుబ్రమణ్యం యాదవల్లి, రాఘవేంద్ర ప్రసాద్ ఆరిశెరి, అక్షయ్ రెడ్డి, మరియు బురగడ్డ సుష్మా పాల్గొని బ్లాక్‌చెయిన్ కోర్సు ప్రాముఖ్యతపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ వర్క్‌షాప్ లో డా.డి.సాహితి, డి. రాధికా, పి.శ్రీలత, కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించండి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీపద్మావతి, ఎస్వి జూనియర్ కళాశాలలో సీటు పొందిన సుదూర ప్రాంత విద్యార్థులకు హాస్టల్ వసతి సౌకర్యం కల్పించాలని టిటిడి ఈవో కి దళిత విద్యార్థి సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ఈవోను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కళాశాల అధికారులు చదువుకునేందుకు సీటు ఇచ్చారు కానీ హాస్టల్ వసతి కల్పించడం లేదని వాపోయారు. పెద్ద మనసు చేసుకొని విద్య కోసం ఉన్నత లక్ష్యాల కోసం టిటిడి కళాశాలలో చేరిన ప్రతి ఒక్కరికి వసతి సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. వినతిపై ఈవో సానుకూలంగా స్పందించి విద్యార్థులకు వసతి కల్పించేందుకు విద్యాశాఖ అధికారులతో కలిసి మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈవోకు వినతి ఇచ్చిన వారిలో జిల్లా మాజీ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాపూరి ప్రసాద్ బాబు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు కల్లూరు చంగయ్య, మాదిగ జన సైన్యం వ్యవస్థాపక అధ్యక్షుడు సుధాకర్ మాదిగ, భారతీయ దళిత విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు కొండ యుగంధర్, విద్యార్థి నాయకులు జెడి ప్రసాద్, సుకుమార్, ప్రభు, నరేష్ ఉన్నారు.



# కార్మికశాఖతో ఎస్వీయూ పరస్పర ఒప్పందం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** రాష్ట్ర ప్రభుత్వ కార్మికశాఖతో ఎస్వీయూ పలు అంశాలపై పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు అమరావతిలో సోమవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కమీషనర్ శేషగిరి బాబును ఎస్వీయూ వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు కలిసి ఒప్పందం కుదుర్చుకున్నారు. అనంతరం వీసీ మాట్లాడుతూ కార్మిక శాఖ ఆధ్వర్యంలో వర్సిటీలో భద్రతా తర్ఫీదు కేంద్రాన్ని ఏర్పాటు చేయనుందని తెలిపారు. ఇందులో వివిధ పరిశ్రమల్లో పనిచేసే ఉద్యోగుల భద్రత నైపుణ్యాలు పెంపొందించడానికి ఈ కేంద్రంలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే విశ్వవిద్యాలయంలో కర్మాగారాల్లో భద్రత మేనేజ్మెంట్ పై ప్రత్యేక కోర్సును త్వరలో ప్రారంభించబడుతుందని, ఆర్థిక, సాంకేతిక సహకారం ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. దీంతో ఎలక్ట్రికల్, మెకానికల్, ఎన్విరాన్ మెంటల్ సైన్స్ శాఖలలో మంచి ఉపాధి అవకాశాలకు అవకాశం ఉంటుందన్నారు.



## చింతలపాలెంలో పిడుగు పడి మేకలు మృతి

**ఏర్పేడు మేజర్ న్యూస్ :** ఏర్పేడు మండలం చింతలపాలెంలో సోమవారం సాయంత్రం అకాల వర్షంతో పిడుగు పాటుకు తొమ్మిది మేకలు మృతి మూర్తి చెందడం జరిగింది. చింతలపాలెం గ్రామానికి చెందిన భీమవరం పెంచులయ్య వ్యవసాయి దారుడుకి స్వల్ప గాయాలు కావడంతో శ్రీకాళహస్తి రియా ఆసుపత్రికి తరలించడం జరిగింది.



## పురుగులు మందు త్రాగి చికిత్స పొందుతున్న మహిళ మృతి

**దొరవారిసత్రం మేజర్ న్యూస్:** మినమలమూడి గ్రామానికి చెందిన నల్లపాటి సుబ్బమ్మ (50) అనే మహిళ ఈనెల 2వ తేదీన అనగా రెండు రోజుల క్రితం పురుగులు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినది, ఈ విషయం తెలుసుకున్న స్థానికులు బంధువులు ఈమెను సూళ్లూరుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు అనంతరం మెరుగైన చికిత్ కొరకు తిరుపతిలోని ప్రైవేట్ హాస్పిటల్ నారాయణద్రి హాస్పిటల్లో చేర్పించి చికిత్స ఉండగా ఆమె ఆదివారం రాత్రి మృతి చెందినది, ఈమె మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ హాస్పిటల్ కిసోమవారం తరలించారు, గ్రామస్తులు వివరాలను ఆమె కుటుంబం అప్పుల ఊబిలో కోరుకుపోవడం వలన దిక్కు తోచని స్థితిలో ఆమె ఆత్మహత్య చేసుకుందని తెలుపుతున్నారు. మృతురాలకు భర్త పిల్లలు ఉన్నరు, ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టుగా తెలిపారు.



## పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న కర్ణాటక రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** కర్ణాటక రాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ సోమవారం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయాన్ని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన గవర్నర్ ని వారి కుటుంబ సభ్యులను తిరుమల తిరుపతి దేవస్థానాల (టీటీడీ) అధికారులు ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు సంప్రదాయ విధానాల ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ స్కానర్లను ఆవిష్కరించిన మోహిత్‌రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి పట్టణంలోని వైఎస్ఎంఆర్ కల్యాణ మండపంలో సోమవారం 'బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ' రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి రావడానికి అడ్డమైన అబద్ధాలు అన్నీ చెప్పారని, అది నిజమన్న విషయం ఈ ఏడాది పాలనలో అర్థమైందని, చంద్రబాబు వంటి నమ్మకద్రోహి, నయవంచకుడు ఈ ప్రపంచంలోనే లేరన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. జగనన్న అందించే సంక్షేమ పథకాలను అలాగే కొనసాగిస్తానని, అంతకంటే రెండింతలు అదనంగా ఇస్తానన్న చంద్రబాబు అన్ని వర్గాల ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. కూటమి పార్టీల నేతలు మీ ఇళ్ల వద్దకు వచ్చినపుడు నిగ్గదీసి అడగాలన్నారు. అనంతరం రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తు చేస్తూ తయారు చేసిన క్యూ ఆర్ కోడ్ స్కానర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండలంకు చెందిన పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు కోటాల చంద్రశేఖర్ రెడ్డి,ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి,బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి,మల్లం చంద్రమౌళి రెడ్డి,కోటీశ్వర్ రెడ్డి,బోసు చంద్ర రెడ్డి,అగరాల భాస్కర్ రెడ్డి,సూరి,సిద్ధిక్ భాష,తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్సీ బీద రవిచంద్రను కలిసిన తేదేపా నేతలు

**ఓజిలి, మేజర్‌న్యూస్** ఎమ్మెల్సీ బీద రవిచంద్ర ను సోమవారం నాయుడుపేట మండలం పండ్లూరు హైవే వద్ద ఓజిలి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, కాటూరు కోటేశ్వరరావు తదితరులు ఆయనకు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బీద రవిచంద్ర నాయకులను ఆప్యాయంగా పలకరించి మండలంలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

# రసాయనాల పిచికారితో తెగుళ్లను నివారించవచ్చు

**దొరవారిసత్రం మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తనయాలి సచివాలయ పరిధిలో ఆదివారం వరిలో సమగ్ర సస్యరక్షణ అంశం మీద రైతులకు పిఎం – ఆర్ కెవి వై పథకం క్రింద జిల్లా వనరుల కేంద్రం తిరుపతి వారు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి ఆర్ సి తిరుపతి వ్యవసాయ అధికారి శ్రీనివాస్ విచ్చేసి ఖరీఫ్ సీజన్ నందు వరిలో సమగ్ర సస్యరక్షణ ఆవశ్యకతను లాభాలను వివరించారు. వరిలో రసాయనాలు పిచికారీ ద్వారా పురుగులు తెగుళ్ళ నియంత్రణను రైతులు ఆఖరి అస్త్రంగా మాత్రమే ఆచరించాలి అని అభిప్రాయపడ్డారు. మండల వ్యవసాయ అధికారి జ్యోతిర్మయి మాట్లాడుతూ రైతులందరూ వరిలో సస్యరక్షణ అవలంబించి మెరుగైన దిగుబడులు సాధించవచ్చు అన్నారు. త్యరక్షణ పద్ధతులు అనగా వరి పంట నాటే సమయంలో మొక్కలు కొనలు తుంచుకోవాలి. పొలంలో ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీమీటర్ల వెడల్పున తూర్పు పడమర దిశగా కాలిబాటలు ఏర్పాటు చేసుకోవాలి. గట్లపై కలుపు లేకుండా చూసుకోవాలి. పసుపు పచ్చ చిగురు అట్టలు లేదా లింగాకర్షక పుట్టలు లేదా పక్షిస్తావరాలు అమర్చడం వంటి పద్ధతులను అనుసరించాలి. మురుగు నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలి. బంతి లేదా కంది లేదా మొక్కజొన్న లేదా కూరగాయలు వంటి మొక్కలను గట్ల మీద కంచ పంటగా వేసుకోవాలి. ఇతర పంట అవశేషాలు ఉంటే తొలగించాలి. పైన తెలిపిన సస్యరక్షణ పద్ధతులు పాటిస్తే పురుగుమందుల పిచికారి చాలా వరకు తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

